నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
ఆదిలాబాద్
శనివారం | ఫిబ్రవరి 10, 2024 | www.navatelangana.com

యాసంగి పంటల పరిశీలన

నవతెలంగాణ - కౌటాల

మండలంలోని గుండాయిపేట్ క్లస్టర్ పరిధిలో గల యాసంగి పంటలను మండల వ్యవసాయ అధికారి పాలకుర్తి రాజేష్ ఏఈఓ అంజన్నతో కలిసి శుక్రవారం పరిశీలించారు. యాసంగి పంటలను వేసిన రైతులు వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద సర్వే నెంబర్‌లలో గల పంటలను ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలని రైతులకు సూచించారు. ఈ నమోదు వల్ల రైతులు పండించిన పంటలను అమ్ముకునేందుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటుందన్నారు. యాసంగి కాలంలో వేసిన పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. ఆయన వెంట వ్యవసాయ విస్తరణ అధికారి పాలకుర్తి రాజేష్, ఏఈఓ చౌదరి అంజన్న రైతులు ఉన్నారు.

ఆటోవాలాలను ఆదుకోవాలని ఎమ్మెల్యే నిరసన

నవతెలంగాణ-ఆసిఫాబాద్

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మహాలక్ష్మి పథకంతో ఆటోవాలాలు పడుతున్న ఇబ్బందుల నేపథ్యంలో వారి సమస్యలు పరిష్కరించాలంటూ ఎమ్మెల్యే కోవ లక్ష్మి బడ్జెట్ సమావేశాలకు సందర్భంగా అసెంబ్లీకి సహచర ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డితో కలిసి ఆటోలో వచ్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఆటో కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. దీని కోసం నెలకు రూ.10వేల ఆర్థిక సహాయాన్ని ప్రకటిస్తూ బడ్జెట్‌లో నిర్ణయం తీసుకోవాలన్నారు. ఆటోవాలాలను ఆదుకునే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని పేర్కొన్నారు.



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ టూ కార్పొరేట్ కార్యక్రమం



నవతెలంగాణ - కాగజ్‌నగర్ రూరల్

తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్(టాస్క్), ప్రముఖ బహుళజాతి సంస్థ కోకాకోల కంపెనీ ఆధ్వర్యంలో శుక్రవారం కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ టూ కార్పొరేట్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. శిక్షణలో భాగంగా టాస్క్ ప్రతినిధి అబ్దుల్ ముఖీత్ హాజరై విద్యార్థులకు జీవన నైపుణ్యాలు, సమాచార నైపుణ్యాలపై అవగాహన కల్పించారు. అనంతరం టాస్క్ ద్వారా శిక్షణ పొందిన కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డి.లక్ష్మినరసింహం సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ టాస్క్ శిక్షణ ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో కార్పొరేట్ రంగంలో ఉద్యోగాలు సాధించడానికి అవకాశం ఉందని తెలిపారు. టాస్క్ శిక్షణలో భాగంగా ఉద్యోగ నైపుణ్యాలను అందించడం జరిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.సిహెచ్ రాజు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సమ్మె నోటీస్ అందజేసిన ఎన్‌హెచ్‌ఎం వర్కర్లు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

నేషనల్ హెల్త్ మిషన్‌లో పిహెచ్‌సి, యుహెచ్‌సిలో పనిచేస్తున్న రెండోయ ఏఎన్‌ఎంలను భేషరతుగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో పాల్గొంటామని శుక్రవారం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు దివాకర్ ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారి తుకారాం బట్‌కు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న రెండవ ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నుండి రావల్సిన వాటా ప్రకారం నిధులు కేటాయించకపోవటంతో వర్కర్లకు జీతాలు చాలా తక్కువగా వస్తున్నాయన్నారు. ప్రస్తుతం చాలీచాలని జీతాలతో తాము అనేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులు తక్షణమే విడుదల చేయాలని, ఉద్యోగులను రెగ్యులర్ చేయటంతో పాటు వారి సంక్షేమానికి, రాష్ట్రానికి సంబంధించి వెయ్యి కోట్ల రూపాయలు మంజూరు చేయాలని అఖిలపక్ష కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు 16న ఒక్క రోజు నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి, 2వ ఏఎన్‌ఎంల సంఘం రాష్ట్ర నాయకురాలు వసంత, జిల్లా కోశాధికారి సునీత, నాయకులు లీల, సీతమ్మ పాల్గొన్నారు.

ఎస్ఎస్‌సీ టాలెంట్ టెస్టను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-కెరమెరి

ఎస్ఎస్‌సీ టాలెంట్ టెస్ట్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు షేక్ జాఫర్ అన్నారు. శుక్రవారం మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులతో ఎస్ఎస్‌సీ టాలెంట్ టెస్ట్ కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమాచారం కోసం 9381046472, 8977311877 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. టాలెంట్ టెస్టులో పాల్గొనే విద్యార్థులు 16లోపు సంబంధిత ప్రధానోపాధ్యాయుల వద్ద కానీ, ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో కానీ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

పులి మృతి కేసులో నిందితులకు బెయిల్ తిరస్కరణ

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో తాజాగా పులిని హతమార్చిన కేసులో నిందితులకు కోర్టు బెయిల్ తిరస్కరించినట్లు జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవాల్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వన్యప్రాణులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. పులిని హతమార్చిన కేసులో నిందితులకు కోర్టు బెయిల్ తిరస్కరించినట్లు వివరించారు. పులి సంరక్షణ కోసం సిబ్బంది అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ప్రజలు వారికి సహకరించాలని కోరారు. వన్యప్రాణులకు హాని చేస్తే బెయిల్ దొరకడం కూడా కష్టమేనన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ - కాగజ్‌నగర్ రూరల్

నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వ్రం విద్యార్థుల సమస్యలపై దృష్టి సారించి విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఓయూ విద్యార్థి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి అన్నం నాగార్జున డిమాండ్ చేశారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు మరెన్నో ఉద్యమాలతో ఏర్పడ్డ తెలంగాణలో ప్రభుత్వాలు మారినా విద్యార్థులకు స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్లు మాత్రం అందని ద్రాక్షగానే మిగిలాయన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని పెండింగ్‌లో ఉన్న రూ.7300 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్స్, స్కాలర్షిప్‌లు విడుదల చేయాలన్నారు.

ఎంపీడీఓగా మహేందర్

నవతెలంగాణ - వాంకిడి

ఎంపీడీఓగా శుక్రవారం మహేందర్ బాధ్యతలు చేపట్టారు. కెరమెరి మండలంలో ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న మహేందర్ బదిలీపై మండల ఇన్‌చార్జి ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన శివకుమార్ బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో ఇన్‌చార్జి ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించారు. అందరికి అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తానన్నారు.

పైపులు పగిలి..లీకేజీలు మిగిలి..!

- దాహం తీర్చాలంటే వీటి పరిష్కారం అత్యవసరం
- ఇంటింటికి నీటి సరఫరా బాధ్యత పంచాయతీలకే
- 15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్వహణకు అనుమతి
- వేసవి తాపం నివారణకు నియోజకవర్గానికి రూ.కోటి
- మంజూరు చేస్తూ జీఓ జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- క్షేత్రస్థాయిలో పరిశీలన చేపడితేనే పరిష్కారం

వేసవి కాలం సమీపిస్తోంది. అప్పుడే అక్కడక్కడ తాగునీటి తాపం మొదలైంది. మిషన్ భగీరథ పథకం ఉన్నా..పూర్తిస్థాయిలో పనిచేయలేని పరిస్థితి. అనేక చోట్ల పైపులు పగిలిపోయి..లీకేజీలు మిగిలిపోయాయి. వీటిని సరిచేస్తేనే రానున్న వేసవిలో తాగునీటి తాపం తీర్చేందుకు ఆస్కారం ఉంటుంది. మరోపక్క ప్రభుత్వం గ్రామాల్లో ఇంటింటికి తాగునీటి సరఫరా బాధ్యతను పంచాయతీలకే అప్పగించింది. ఇందుకు 15వ ఆర్థిక సంఘం నిధులను ఇందుకోసం వెచ్చించాలని సూచించింది. మరోపక్క తాగునీటి ఎద్దడి నివారించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించింది. ప్రభుత్వం తాజాగా నియోజకవర్గానికి రూ.10కోట్ల చొప్పున ప్రత్యేక అభివృద్ధి నిధులు(ఎస్‌డీఎఫ్) మంజూరుచేస్తూ జీఓ జారీ చేసింది. ఇందులో రూ.కోటి తాగునీటి సమస్యను తీర్చేందుకు వినియోగించాలని స్పష్టం చేసింది. దీంతో అధికార యంత్రాంగం జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ పైప్‌లైన్లు, లీకేజీల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేపడుతున్నారు.


నేరడిగొండ మండలం మారుమూల పల్లెవాసుల తాగు నీటి కష్టాలు(ఫైల్)

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లాలో తాగునీటి సమస్యను తీర్చేందుకు ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఊరూరా ట్యాంకులు నిర్మించి..ఇంటింటికి నల్లాలు బిగించింది. కానీ తాగునీటి సరఫరాలో లోపాలు మాత్రం పరిష్కారం కావడం లేదు. ఇప్పటికీ అనేక గ్రామాలకు రోజువారీగా సరఫరా కాని పరిస్థితి నెలకొంది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు చేతిపంపులు, బావులను ఆశ్రయిస్తూ తాగునీటి తాపం తీర్చుకుంటున్నారు. ఇది వరకు గ్రామాల్లోకి ట్యాంకులకు నీటి సరఫరాతో పాటు అక్కడ్నుంచి ఇంటింటికి సరఫరా చేసే బాధ్యత కూడా గుత్తేదారుల చేతిలోనే ఉండేది. దీంతో వారి నిర్లక్ష్యం కారణంగా సక్రమంగా నీటి సరఫరా కావడం లేదనే ఆరోపణలున్నాయి. తాజాగా రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువు దీరడంతో తాగునీటి సమస్యపై దృష్టి కేంద్రీకరించింది. గ్రామాల్లో ఇంటింటికి తాగునీరు సరఫరా చేసే బాధ్యతను ఆయా పంచాయతీలకే అప్పగించింది. ఇందుకు పల్లెలకు వచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులను వినియోగించుకోవాలని సూచిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

తాగునీటికి రూ.కోటి నిధులు..!

ఉమ్మడి జిల్లాలో 1509 గ్రామ పంచాయతీలు ఉండగా వీటి పరిధిలో ఆదిలాబాద్ జిల్లాలో 468, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 335, నిర్మల్‌లో 396, మంచిర్యాలలో 310 గ్రామాలు ఉన్నాయి. వీటి పరిధిలోని ఆవాస ప్రాంతాల్లో ట్యాంకులు నిర్మించి పైప్‌లైన్లు వేయడంతో పాటు ఇంటింటికి నల్లా కనెక్షన్లు అందించారు. కానీ చాలా గ్రామాల్లో సక్రమంగా నీటి సరఫరా జరగడం లేదు. గత ప్రభుత్వం మిషన్ భగీరథ తీసుకొచ్చిన నాటి నుంచి వేసవిలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించలేదు. దీంతో మరమ్మతులకు గురైన పైప్‌లైన్లు, లీకేజీలను సరిచేసేందుకు అధికారులు అష్టకష్టాలు పడాల్సి వచ్చేది. తాజాగా ఏర్పడిన ప్రభుత్వం ఎస్‌డీఎఫ్ కింద వేసవిలో తాగునీటి ఎద్దడి నివారించేందుకు ప్రత్యేకంగా రూ.కోటి మంజూరుచేస్తూ జీఓ జారీ చేయడంతో పైప్‌లైన్లు, లీకేజీల సమస్యలు పరిష్కరించేందుకు ఆస్కారం ఉంటుంది.



పైప్‌లైన్లు పగిలి..లీకేజీలతో ఇబ్బంది..!

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మిషన్ భగీరథ పథకం అస్తవ్యస్తంగా మారింది. ఈ పథకం ప్రారంభమై సుమారు ఐదేండ్లకు పైబడి కావస్తున్నా పూర్తిస్థాయిలో నీటి ఎద్దడి తీర్చడం లేదు. గ్రామాలకు వెళ్లే పైప్‌లైన్లు పగిలిపోవడం.. పల్లెల్లో వేసిన అంతర్గత పైప్‌లైన్లు కూడా లీకేజీలు కావడంతో నీరంతా వృధాగా పోతోంది. కొన్ని రోజుల వరకు సరఫరా నిలిచిపోతున్న సందర్భాలున్నాయి. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో మరింత అస్తవ్యస్తంగా మారింది. రెండు, మూడు రోజులకు నీటి సరఫరా జరుగుతోందని ఆదివాసీ గ్రామాల ప్రజలు చెబుతున్నారు. ఇంద్రవెల్లి, ఉట్నూర్ మండలాల్లోని కొండ మీద ఉన్న కొన్ని గ్రామాలకు సరఫరాలో తరుచూ అంతరాయం ఉంటుందని అక్కడి ప్రజాప్రతినిధులు పలుమార్లు జడ్పీ సమావేశాల్లో లేవనెత్తడం చర్చనీయాంశంగా మారుతోంది. వీటిని పరిష్కరిస్తేనే ఈ వేసవిలో ఉమ్మడి జిల్లాలో తాగునీటి తాపాన్ని ఆస్కారం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుంటున్నాం : సురేష్, మిషన్ భగీరథ ఎస్ఈ, ఆదిలాబాద్, నిర్మల్

వేసవిలో తాగునీటి సమస్యను పూర్తిగా నివారించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే జిల్లాలో పైప్‌లైన్లు పగిలిన ప్రాంతాలతో పాటు లీకేజీల క్షేతస్థాయికి వెళ్లి తెలుసుకుంటున్నాం. తాగునీటి సమస్య పరిష్కరించేందుకు ప్రభుత్వం రూ.కోటి మంజూరుచేస్తూ జీఓ జారీ చేసింది. ఈ నిధులతో ఆయా సమస్యలను పరిష్కరించేందుకు అవకాశం ఉంటుంది.


గ్రామాల్లో తాగు నీటి సమస్య తెలుసుకుంటున్న అధికారులు(ఫైల్)

నాగోబాకు మహాపూజ

- మురాడి నుంచి నాగదేవత తరలింపు
- సాంప్రదాయ బద్ధంగా మెస్రం వంశీయుల పూజలు
- హాజరైన ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ, ఐటీడీఏ పీఓ

నవతెలంగాణ- ఇంద్రవెల్లి

రాష్ట్రంలోనే ప్రసిద్ధి గాంచిన ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లోని నాగోబా దేవతకు మహాభిషేకంతో శుక్రవారం అర్ధరాత్రి పూజలు నిర్వహించారు. ముందుగా వట వృక్షం నుంచి పటేల్ రావ్, పూజారి కోసేరావ్, హన్మంతు, ధర్ము ఆధ్వర్యంలో సాంప్రదాయ పద్ధతిలో గంగా జలంతో నాగోబా ఆలయం లోనికి ప్రవేశించి పూజలు నిర్వహించారు. ఈ పూజలకు జిల్లాలోని ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.



పాము పుట్ట తయారీ

ఈ సందర్భంగా మెస్రం వంశీయులు మర్రి చెట్టు వద్ద నున్న కోనేరు నుంచి కొత్త కుండల్లో తెచ్చిన నీటితో నాగోబా ఆవరణలో పాత పుట్టను తవ్వి కొత్త పుట్టను తయారు చేశారు. ఈ సందర్భంగా మెస్రం అల్లులకు పెద్ద పీట వేస్తారు. అనంతరం ఏడు వరుసలుగా భౌల దేవతను తయారు చేసి పూజించారు. అనంతరం నాగోబా ఆలయం వెనుక ఉన్న భాన్, సతి దేవతకు కొత్త కుండల్లో తెచ్చిన నీటితో ప్రత్యేక అభిషేకం చేశారు. మెస్రం వంశ మహిళలు ప్రత్యేకంగా ఈ పూజలో పాల్గొనడం ఆనవాయితీ.



అర్ధరాత్రి నాగోబాకు జలాభిషేకం

మెస్రం వంశీయులు శుక్రవారం రాత్రి 10గంటల నుంచి నాగోబా పూజను ప్రారంభించారు. వారి సాంప్రదాయ బద్ధంగా కాలికోమ్, పెప్రే, తుడుమ్, కాగడాల మధ్య నాగోబా ఆలయంలోకి ప్రవేశించారు. ఈ పూజలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, ఐటీడీఏ పీఓ ఖుష్బు గుప్తా, ఎస్పీ గౌస్ ఆలంతో పాటు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, మెస్రం వంశస్తులు పాల్గొన్నారు.

కేసుల దర్యాప్తులో మరింత నాణ్యత పాటించాలి

- ఆసిఫాబాద్ ఎస్పీ కె.సురేష్‌కుమార్



ఆసిఫాబాద్: కేసుల దర్యాప్తులో వేగం పెంచుతూ మరింత నాణ్యత పాటించాలని ఎస్పీ సురేష్ కుమార్ అన్నారు. జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఉన్న పెండింగ్ కేసులకు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి పోలీసు అధికారులందరూ న్యాయధికారులతో సమన్వయం పాటిస్తూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి కేసులో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలన్నారు. సైబర్ నేరాల్లో త్వరితగతిన పరిశోధన పూర్తి చేయాలన్నారు. దొంగతనాల కేసుల్లో ప్రతిరోజు కేసు ఛేదన గురించి అన్ని కోణాల్లో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి కేసులు ఛేదించాలని సూచించారు. ప్రతిరోజు విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని, రాత్రి పెట్రోలింగ్‌లో అధికారులు లాడ్జిలు, పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగే వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. సిసిటిఎన్ఎస్‌లో డాటా ఎంట్రీ ప్రతిరోజూ మానిటర్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ డిఎస్పిలు ఎం.వెంకటరమణ, కరుణాకర్, డిసిఆర్బి డిఎస్పి రమేష్, స్పెషల్ బ్రాంచ్, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాణాప్రతాప్, డిసిఆర్బి ఇన్‌స్పెక్టర్ రమేష్, సిఐలు, ఎస్ఐలు, డిపిఓ అధికారులు, సిబ్బంది, ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

పనిచేసిన ప్రాంత ప్రజలకు గుర్తుండి పోవాలి

పోలీసులు తాము పని చేసిన ప్రాంతాల ప్రజలకు ఎల్లకాలం గుర్తుండి పోయేలా విధులు నిర్వర్తించాలని ఎస్పీ సురేష్ కుమార్ అన్నారు. జిల్లాలోని ఆసిఫాబాద్, రెబ్బెన సిఐలుగా విధులు నిర్వహించి రాజు (మంథని), నరేందర్(లక్షెట్టిపేట్)కు బదిలీపై వెళున్న నేపథ్యంలో వారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు పనిచేసే ప్రాంతంలో గుర్తిండి పోయేలా విధులు నిర్వర్తించాలన్నారు. బదిలీపై వెళ్తున్న సిఐలు చేసిన సేవలను కొనియాడారు. సిఐ నరేందర్ జిల్లాలోని మారుమూల ప్రాంతమైన గుండాలకు రోడ్డు వేయించడంలో ఎంతో కృషి చేశారని, ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులో కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి అచ్చేశ్వరరావు, డీఎస్పీలు వెంకటరమణ, కరుణాకర్, రమేష్, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ఇసుక మాఫియాతో ప్రభుత్వ ఆదాయానికి గండి

ఆసిఫాబాద్: జిల్లాలో కొనసాగుతున్న ఇసుక మాఫియాతో ప్రభుత్వ ఆదాయానికి పెద్ద ఎత్తున గండి పడుతోందని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ అన్నారు. జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్నప్పటికీ రెవెన్యూ, భూగర్భ, పోలీస్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. వాంకిడి మండలంలో పెద్దవాగు, కనర్‌గాం వాగు, కాగజ్‌నగర్‌లోని పెద్దవాగు, అందెల్లి వాగు, రెబ్బెన మండలంలోని గంగాపూర్ వాగు ఇసుక దందాకు కేంద్రాలుగా మారాయన్నారు. జిల్లాలో ఇసుకను ఒకచోట డంపు చేసి అక్రమార్కులు అధిక ధరలకు ఇతర ప్రాంతాలకు అమ్ముతున్నారని పేర్కొన్నారు. దీంతో ప్రభుత్వ ఖజానాకు పెద్ద ఎత్తున గండిపడుతోందన్నారు. అధికారులు మామూళ్లకు అలవాటు పడి అక్రమ ఇసుక రవాణాకు సహకరిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా స్పందించి అక్రమ రవాణా అరికట్టాలని, లేదంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గెడం టికానంద్, జిల్లా ఉపాధ్యక్షులు చాపిడి పురుషోత్తం, శ్రావణి, జిల్లా సహాయ కార్యదర్శి దుర్గం రాజ్‌కుమార్, వడ్లూరి శ్రీకాంత్ పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విస్తృతోపన్యాసం

నవతెలంగాణ-భైంసా

గోపాల్‌రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం వృక్ష శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో విస్తృతోపన్యాసంలో భాగంగా ప్రముఖ ఆయుర్వేద, హెర్బలిస్ట్ డా.ఉమేష్ గుప్తా ఔషధ మొక్కలు వాటి ఉపయోగాలు, క్షారజలం ప్రాధాన్యతను, నిత్యం క్షారజలం తయారు చేసే విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా అందున మాట్లాడుతూ శరీరం లోపల ఆమ్లతత్వాన్ని సహజ సిద్ధంగా తగ్గించుకోవడానికి క్షారజల వాడకం ఒక్కటే మార్గమన్నారు. ప్రిన్సిపాల్ డా.ఎం.సుధాకర్ కార్యక్రమం ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. వృక్ష శాస్త్ర విభాగాధిపతి అసోసియేషన్ ప్రొఫెసర్ డా.వి.మధు మాట్లాడుతూ విద్యార్థులు వారి ఆరోగ్యాన్ని సహజ సిద్ధమైన పద్ధతుల్లో పరిరక్షించుకోవడం ఎంతో అవసరమన్నారు. సమావేశంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



రైతులు పంటలను నమోదు చేసుకోవాలి : ఏఓ వివేక్

నవతెలంగాణ-జైనథ్

రైతులు పంటలను నమోదు చేసుకోవాలని ఏఓ వివేక్ అన్నారు. శుక్రవారం మండలంలోని పార్డి(బి) గ్రామంలో రబి పంటలను ఏఓ వివేక్ పర్యవేక్షించారు. గ్రామంలోని శనగ, జొన్న, పల్లి మొదలగు పంటలను పరిశీలించి, రైతులకు సూచనలు అందించారు. అదేవిధంగా రైతులు తాము వేసిన పంట నమోదు సక్రమంగా జరిగేలా చూడాలని, ఈ డాటానే పంట కొనుగోలుకు వాడుతున్నారని జాగ్రత్త వహించాలని ఏఈఓ ఆనంద్‌కు సూచించారు. ఈ పంటల పరిశీలనలో వ్యవసాయాధికారులతో పాటు రైతులు పాల్గొన్నారు.



గృహజ్యోతి, ఉచిత విద్యుత్‌కు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-నార్నూర్

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం ఈనెల 15లోపు ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల కేంద్రంలో విద్యుత్‌శాఖ కార్యాలయం, గ్రామ పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తుదారుల కోసం శనివారం ఒకే రోజు రెండు కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. అన్ని వర్గాల వారు ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, విద్యుత్ బిల్లు రసీదు, ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలనలో భాగంగా దరఖాస్తు చేసుకున్న రసీదు జతపరిచి అందజేయాలని కోరారు. ఏదైనా అదనపు సమాచారం కోసం విద్యుత్ శాఖ సిబ్బందిని సంప్రదించాలని కోరారు.

ఆశాల పెండింగ్ పారితోషకాలను చెల్లించాలి

- సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన
- ఆర్డీఓకు వినతిపత్రం అందజేత



సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న ఆశాలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రాష్ట్రంలో పనిచేస్తున్న ఆశ వర్కర్లకు డిసెంబర్, జనవరి రెండు నెలల పారితోషకాలు ఇంకా రాలేదని వెంటనే పారితోషకాలను ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న డిమాండ్ చేశారు. శుక్రవారం ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. తమ సమస్యలను పరిష్కరించాలంటూ నినాదాలతో హోరెత్తించారు. అక్కడే కాసేపు బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. అంతకుముందు సీఐటీయూ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న మాట్లాడుతూ గతంలో ప్రతి నెల 2న పారితోషకాలు ఆశా వర్కర్ల అకౌంట్‌లో పడేవని అన్నారు. ఇప్పుడు రెండు నెలలు దాటినా ఆశా వర్కర్లకు పారితోషకాలు అకౌంట్‌లో పడలేదన్నారు. పారితోషకాలు నెలల తరబడి రాకపోవడంతో కుటుంబం అవసరాల కోసం అప్పు చేసి బతకాల్సిన దుర్భర పరిస్థితికి ఆశాలకు ఏర్పడిందన్నారు. 18 సంవత్సరాల నుంచి ఆశ వర్కర్లు పనిచేస్తున్నారని, వీరంతా బడుగు బలహీన వర్గానికి చెందినవారన్నారు. వీరికి నేటికీ కనీస వేతనం లేదని, ఫిక్స్ వేతనం కూడా ప్రభుత్వం ఇంకా నిర్ణయం చేయలేదన్నారు. ప్రభుత్వం చెల్లిస్తున్నవి చాలీచాలని అతి తక్కువ పారితోషకాలు మాత్రమేనని ఇవి కూడా సకాలంలో రాకపోవడంతో ఆశాలు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. పారితోషికం లేని అభయ హస్తం, మహాలక్ష్మి తదితర అదనపు పనులను ఆశాలతో చేయించకూడదన్నారు. నాడు సమ్మె సందర్భంగా అక్టోబర్ 9న అధికారులు ఆశాలకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పారితోషకాలను రూ.18వేలకు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలన్నారు. ఆశాలకు పీఎఫ్, ఈఎస్ఐ, సౌకర్యం ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. టీబీ స్పూటమ్ డబ్బాలను ఆశాలతో మోయించే పనిని రద్దు చేయాలన్నారు. ప్రసూతి సెలవుల పైన ఉత్తీర్వులు వెంటనే జారీ చేయాలన్నారు. ఆశాలకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలని, మట్టి ఖర్చులు రూ.50 వేలు చెల్లించాలన్నారు. ప్రమాద బీమా సౌకర్యం రూ.5 లక్షలు ఇవ్వాలన్నారు. వెంటనే ఆశాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీఓను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల చిన్నన్న, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అగ్గిమల్ల స్వామి, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు నైతం శోభ, ఎం.సుజాత, ఆశ యూనియన్ జిల్లా నాయకులు, ఆర్.రాధ, సీహెచ్ జ్యోతి, ఎస్.లక్ష్మి, ఆశా, మాధవి, పార్వతి, సుజాత, రుక్మిణి, గౌరు భాయి, సుజాత, లక్ష్మి, లత పాల్గొన్నారు.

16న బంద్‌ను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-ఉట్నూర్

ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్ సింగ్ అన్నారు. శుక్రవారం ఉట్నూర్ కేంద్రంలో రాంజీ గోండ్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, దేశవ్యాప్తంగా అన్ని కార్మిక, రైతు కూలి సంఘాల ఆధ్వర్యంలో జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కనీస వేతనం నెలకు రూ.26వేలు ఇవ్వాలన్నారు. నాలుగు లేబర్ కోడ్స్‌తో పాటు విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలన్నారు. 2021లో విడుదల చేసిన 5 కనీస వేతనాల గెజిట్ చేసి అమలు చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల వాటాల అమ్మకం ప్రయివేట్ పరం చేయడం ఆపాలని పేర్కొన్నారు. తదితర సమస్యలపై ఫిబ్రవరి 16న జరిగే సమ్మెలో కార్మికులు, కూలీలు, రైతులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు దూదేరావ్, ప్రజ్ఞశీల్, వినోద్, సురేష్, అశోక్, బుచ్చిరామ్, జుగాదిరావు పాల్గొన్నారు.

సాక్రెడ్ హార్ట్ హైస్కూల్లో సైన్స్ ఫెయిర్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

మండలంలోని రాంపూర్ సాక్రెడ్ హార్ట్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ యూరేఖ 24ను అగ్రికల్చర్ కాలేజ్ అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీధర్ చౌహన్ ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్‌లో ఏర్పాటు చేసిన విద్యార్థుల ప్రాజెక్టులను, పురాతన వస్తువుల ప్రదర్శనలను పరిశీలించారు. పలు ప్రశ్నలు వేస్తూ విద్యార్థులతో సమాధానాలు రాబట్టారు. ఎల్‌కేజీ నుంచి 10వ తరగతుల విద్యార్థులు వివిధ అంశాలపై ప్రదర్శనలు చేయడం జరిగిందన్నారు. ఈ సైన్స్ ఫెయిర్‌లో సాక్రెడ్ హార్ట్ హైస్కూల్ 9వ తరగతికి చెందిన సీనియర్స్ విభాగంలో కావేరి, నియాతిల ప్రదర్శనకు మొదటి స్థానంలో నిలువగా, రెండో స్థానంలో అక్షర, సాయిశ్రేష్ట నిలిచారు. జూనియర్స్ విభాగంలో ఐదవ తరగతి విద్యార్థులు మొదటిస్థానంలో వేదాంత్, హాజియఫ్‌లు నిలువగా, రెండో స్థానంలో ఒజశ్రీ, శ్రీనిధి నిలిచారు. ఈ సందర్భంగా శ్రీధర్ చౌహన్ మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్‌లు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతిక పరిశోధనాలు చిన్ననాటి నుంచి ఆసక్తి పెరుగుతుందన్నారు. విద్యార్థులలో సృజనాత్మకత తెలివి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రఘు రమణ, పాఠశాల అన్నీ మేరీ, అతిధులు విఠల్, వెంకటస్వామి, అశోక్‌లతో పాటు ఉపాధ్యాయులు, పొచ్చన్న, శేఖర్, లింగారెడ్డి పాల్గొన్నారు.

అసెంబ్లీలో జిల్లా సమస్యలు ప్రస్తావించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ పాల్గొని, జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వాటి సాధనకై ప్రభుత్వం వెంటనే చర్యలు మొదలు పెట్టాలని అన్నారు.

ఆరోగ్యశ్రీ పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి...

స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించిన ఆరోగ్యశ్రీ పథకాన్ని గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కింద సర్జరీలు ఆపరేషన్లు చేయించుకున్న వారి బిల్లులను ఆస్పత్రులకు చెల్లించడం లేదని, అదే పరిస్థితిని ఈ ప్రభుత్వం కూడా అవలంబిస్తుందన్నారు. నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు నెలలు గడిచిపోయిందని ఇప్పటివరకు ఆరోగ్యశ్రీ పథకం కింద చేసిన సర్జరీలకు బిల్లులు మంజూరు చేయడం లేదని అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్‌ఎఫ్ నిధులను మంజూరు చేయకుండా బాధితులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. అర్హులైన వారందరికీ నిధులు మంజూరు చేసి ఆర్థికంగా వారికి చేయూతనివ్వాలని అన్నారు.

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి..

జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మించి మూడు సంవత్సరాలు అయినా ఇప్పటివరకు అందులో సంబంధిత డాక్టర్లను నియమించలేదన్నారు. గత ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించి, మళ్లీ పట్టించుకోకుండా పేదలకు అన్యాయం చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రూ.150 కోట్లతో నిర్మించి రాష్ట్ర ప్రభుత్వానికి ఆస్పత్రిని అప్పగించింది. కానీ ఇప్పటి వరకు డాక్టర్లను నియమించలేదన్నారు. ఆదిలాబాద్‌లో రక్షణ శాఖకు చెందిన ఎయిర్‌పోర్ట్ ఉంది ఇక్కడ రక్షణ శాఖకు సంబంధించి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి అలాగే ఉడాన్ పథకం కింద సివిల్ ఎయిర్‌లైన్స్‌కు అవకాశం ఉన్నదని కేంద్ర ప్రభుత్వం యోచించి, ఎన్నోమార్లు ప్రతిపాదనను గత ప్రభుత్వానికి పంపిందన్నారు. కానీ గత ప్రభుత్వం ఈ ప్రతిపాదనలను పట్టించుకోకుండా ఆదిలాబాద్ ప్రజలకు అన్యాయం చేసిందన్నారు. అదే పంథాలో ఈ ప్రభుత్వం కూడా నడుస్తోందని ధ్వజమెత్తారు.

కేవలం ఆరు గ్యారంటీలేనా..!

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఎన్నో హామీలను ఇచ్చింది. కాని అందులో కేవలం 6 గ్యారంటీలను మాత్రమే ప్రజల ముందుకు తెస్తోందన్నారు. మరి మిగతా వాటి సంగతేంటని ఆయన ప్రశ్నించారు.

రైతు బీమాతో పాటు ఫసల్ బీమా ఇవ్వాలి...

రైతు చనిపోయిన తర్వాత ఇచ్చే బీమా కంటే రైతు చనిపోకుండా ఉండటానికి ఇచ్చే ఫసల్ బీమాను రాష్ట్రంలో అమలు చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫసల్ బీమా పథకాన్ని గత ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. 2018-19, 2019-20 సంవత్సరాలకు మంజూరైన ఫసల్ బీమా నిధులను గత ప్రభుత్వం దారి మళ్లించి, వాడుకొని రైతులకు తీరని అన్యాయం చేసిందన్నారు.

నా చివరి శ్వాస వరకు ప్రజల కోసమే : జోగు రామన్న



బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న

నవతెలంగాణ-జైనథ్

సర్పంచ్ స్థాయి నుంచి వచ్చిన తాను చివరి వరకు ప్రజలతోనే ఉంటూ ప్రజల కోసమే పని చేస్తానని మాజీ మంత్రి జోగు రామన్న స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలుపోటములతో సంబంధం లేకుండా ప్రజా హితమే పరమావధిగా పాటు పడతానని పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కాప్రి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానికులు మాజీ మంత్రి జోగు రామన్నకు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని లాంచనంగా ప్రారంభించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ కార్యాలయంలోని వసతులను పరిశీలించి, శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ తన తుది శ్వాస వరకు ప్రజలతోనే ఉంటూ ప్రజా హితమే లక్ష్యంగా పని చేస్తానని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఓటమి గురించి బాధపడాల్సిన అవసరం లేదన్నారు. ప్రజల ఆశీర్వాదంతో సర్పంచ్ నుంచి మంత్రి వరకు పని చేసిన తాను వారి పక్షానే నిలబడతానని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందే వరకు ప్రభుత్వంతో పోరాడతామని పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రిగా తిరిగి కేసీఆరే గెలుస్తారన్న నమ్మకం ప్రజల్లోనూ ఉందన్నారు. ప్రజల మధ్యన ఉంటూ వారి కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటానని, గెలిచినా, ఓడినా తన ప్రస్థానం ప్రజలతోనే కొనసాగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మెట్టు ప్రహ్లాద్, ఎంపీటీసీ ఇందిరా రాంరెడ్డి, నాయకులు లింగారెడ్డి, కుమ్ర రాజు పాల్గొన్నారు.

రేపు టీఎస్‌యూటీఎఫ్ జిల్లా విస్తృత సమావేశం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని డైట్ కళాశాలలో ఈనెల 11న జిల్లా కమిటీ విస్తృత సమావేశం నిర్వహించనున్నట్లు టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏ.స్వామి, వి.అశోక్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి హాజరవుతున్నట్టు పేర్కొన్నారు. వర్తమాన విద్యారంగ పరిస్థితులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి మార్గాలు తదితర అంశాలపై ఆయన మాట్లాడతారని పేర్కొన్నారు. ఈ సమావేశానికి జిల్లాలోని ఉపాధ్యాయులు, విద్యారంగ శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

ఎంపీ అభ్యర్థిగా ప్రకటిస్తే అభివృద్ధి చేస్తా..



నవతెలంగాణ-తాంసి

ఆదివాసీ బిడ్డనైన నన్ను కాంగ్రెస్ పార్టీ గుర్తించి, ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థిగా ప్రకటిస్తే అన్ని విధాలుగా ప్రజలకు సేవా చేయడానికి సిద్ధంగా ఉన్నానని కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న కాంగ్రెస్ శ్రేణులను కలిశారు. మండల కేంద్రంలోని పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కార్యకర్తల కృషి ఎంతో ఉందన్నారు. ఆదివాసీ బిడ్డనైన నాకు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా గుర్తించి, టికెట్ ఇస్తే ఆదివాసీ, గిరిజన ప్రజలకు సేవా చేస్తానని అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంతోష్, రామన్న యాదవ్, గంగారెడ్డి, నరేష్ బాబు, నారాయణ, రఘు ఉన్నారు.

ముగిసిన సదల్‌పూర్ జంగి జాతర



నవతెలంగాణ-బేల

మండలంలోని సదల్‌పూర్‌లో గత కొద్ది రోజులుగా కొనసాగుతున్న భైరాందేవ్, మహాదేవ్ జంగి జాతర శుక్రవారంతో ముగిసింది. భక్త జన సంద్రంగా మారిన ఆలయ ప్రాంగణం, గిరిజన సంస్కృతి సాంప్రదాయల నడుమ కొరంగే సొనేరావ్ దంపతులు అభిషేకం పూజ నిర్వహించి, దహిహండి, కాళతో ముగిసింది. అంతకు ముందు నూతన జెండాకు వస్త్రంతో ధ్వాజరోహన నిర్వహించారు. వారం రోజులుగా కొనసాగుతున్న ఈ జాతరలో నిత్యం వేలాది సంఖ్యలో భక్తులు వచ్చి నైవేద్యాలు, బోనాలు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. తెలంగాణ ప్రాంతాల నుండే కాకుండా ఆంధ్ర, మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ నుంచి వేలాది సంఖ్యలో భక్తులు ప్రతి ఏటా వచ్చి మొక్కులు తీర్చుకుంటారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఆలయ కమిటీ, గ్రామ పంచాయతీ తరుపున, విద్యుత్ సౌకర్యాలు, మంచి నీటి వసతి, పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేశారు. బేల ఎస్సై రాధిక, పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో వారం రోజుల పాటు పర్యవేక్షణ కొనసాగించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు పెందూర్ రాందాస్ మాట్లాడుతూ వారం రోజులుగా కొనసాగిన ఈ జాతరలో వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారని, చివరి రోజు దహిహండి కాళ, అన్నదాన కార్యక్రమం నిర్వహించామని అన్నారు.

త్వరలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు



నవతెలంగాణ-లక్ష్మణచాంద

త్వరలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు ఉంటాయని మండల కాంగ్రెస్ నాయకులు వొద్నాల రాజేశ్వర్, ఈటెల శ్రీనివాస్, అట్ల రాం రెడ్డి శుక్రవారం తెలిపారు. బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న లక్ష్మణచాంద మండలం కనకపూర్‌లోని ఓ ప్రయివేట్ ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ మేడి నారాగౌడ్, మాజీ మండల ఉపాధ్యక్షుడు కొంద్ర లక్ష్మీ నరేష్‌రెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షుడు తునికి రాజేశ్వర్, కనకాపూర్ మాజీ సర్పంచ్ మేకల రాజేందర్, ధర్మారం సర్పంచ్ రాజేందర్‌రెడ్డి, నల్ల లక్ష్మారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ గుర్రాల లింగారెడ్డి, సుదర్శన్, పూసపత్రి గోవర్ధన్, కిరణ్ ఠాకూర్, వడ్యాల్ గ్రామస్తులు పలువురు, నాయకులు, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు శ్రీహరిరావు ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందని తెలిపారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి



నవతెలంగాణ-ఖానాపూర్

విద్యార్థుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ఉమ్మడి ఆదిలాబాద్ మాజీ కార్యదర్శి బొమ్మెన సురేష్ అన్నారు. శుక్రవారం ఖానాపూర్ పట్టణంలోని కేఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల స్కాలర్‌షిప్, మెస్‌చార్జీలు, ఫీజ్ రియంబర్స్‌మెంట్, కాస్మోటిక్ చార్జీలు పెండింగ్‌లో ఉన్నాయని, దీనివల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. విద్యార్థుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నవీన్, ఉపాధ్యక్షులు దిగంబర్, పరమేష్, జిల్లా సహాయ కార్యదర్శి ఉదయ్, హాస్టల్ కమిటీ నాయకులు బబ్లు, రాకేష్, నితిన్, ప్రదీప్ పాల్గొన్నారు.

నేరరహిత సమాజం కోసమే కార్డన్ సెర్చ్

- సరైన పత్రాలు లేని వాహనాలు స్వాధీనం
- ముధోల్ సీఐ మల్లేష్



కర్డన్ సెర్చ్‌లో భాగంగా వాహనాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు

నవతెలంగాణ-ముధోల్

నేరరహిత సమాజం కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్టు ముధోల్ సీఐ మల్లేష్ అన్నారు. మండలంలోని చించాల గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున పోలీస్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ముధోల్ సీఐ మల్లేష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది తనిఖీలు చేపట్టారు. ధృవీకరణ పత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ద్విచక్రవాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. సంబంధిత వాహన పత్రాలు కలిగిఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. గ్రామంలో గ్రామస్తులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని, చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని అన్నారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారాన్ని అందించాలన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఫోన్ ద్వారా ఎవరికి ఓటీపీలు చెప్పకూడదన్నారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవహహన కలిగి ఉండాలన్నారు. గ్రామంలో అందరూ కలిసి మెలసి ఉండాలని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. కార్డెన్ సెర్చ్‌లో సరైనవాహన పత్రాలు లేని ద్విచక్ర వాహనాలు 111, ఫోర్ విల్లర్స్ 4ను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సాయి కిరణ్‌తో పాటు సర్కిల్ పరిధిలోని ముగ్గురు ఎస్సైలు, 30 మంది పోలీస్ కానిస్టేబుల్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ఖాందేవ్ ఆలయ జాతర హుండీ లెక్కింపు



నవతెలంగాణ-నార్నూర్

మండల కేంద్రంలో పుష్య మాసంలో 15 రోజుల పాటు నిర్వహించే ఖాందేవ్ దేవుని జాతర ప్రశాంతంగా కొనసాగింది. గురువారంతో జాతర ముగియడంతో శుక్రవారం తొడసం వంశస్థులు, ఆలయ కమిటీ సభ్యులు ఆలయ జాతర ఆదాయం హుండీ లెక్కింపు చేశారు. జాతర ఆదాయం రూ.1లక్ష 29 వేల 5 వందలు, అదేవిధంగా ఆలయ ఆదాయం రూ.74 వేల 2 వందల 22 వచ్చిందని, మొత్తం ఆదాయం రూ.2 లక్షల 3 వేల 7 వందల 22 వచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు తొడసం నాగోరావ్ తెలిపారు. ఆదాయ హుండీ లెక్కింపు కార్యక్రమంలో పీఏసీఎస్ ఇన్‌చార్జి చైర్మెన్ సురేష్ ఆడే, స్థానిక మాజీ సర్పంచ్ బానోత్ గజానంద్ నాయక్, తొడసం బాపురావ్ కటోడా, ఆనంద్‌రావ్ కటోడా, ఆలయ కమిటీ సభ్యులు తొడసం రాజు పటేల్, తెలంగ్‌రావ్ పటేల్, తొడసం గోపాల్, సొంజి, రామారావ్, బందు, పాండు, బాది పటేల్, రఘు పటేల్, యశ్వంత్‌రావ్, రవి ఉన్నారు.

సామల యాదగిరి జయంతి వేడుకలు

నవతెలంగాణ-ఖానాపూర్

పీఆర్టీయూటీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు సామల యాదగిరి జయంతిని పురస్కరించుకొని, పీఆర్టీయూటీఎస్ సంఘ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగానే శుక్రవారం మండలంలోని పాతఎల్లాపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పీఆర్టీయూ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ వాల్గొ కిషన్ 150 మంది విద్యార్థులు కు లాంగ్ నోట్ బుక్స్, పెన్నులు ఉచితంగా అందజేశారు. రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్, ప్రధానోపాధ్యాయురాలు ఆసురి రమాదేవి ప్రాథమిక, ఉన్నత పాఠశాల పాతఎల్లాపూర్ విద్యార్థులకు అరటిపండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆర్తి మారుతీ స్వామి, ఉపాధ్యాయులు, మల్లయ్య విజయ్, తిరుమల, శ్రీనివాస్, సుమలత, విద్యార్థులు పాల్గొన్నారు.

గృహజ్యోతి పథకంపై సర్వే

వాంకిడి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి అమలు చేయాలని నిర్ణయించడంతో శుక్రవారం మండలంలోని బెండారా గ్రామంలో విద్యుత్ శాఖ ఏఈ శ్రీకాంత్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి బృందాలుగా ఏర్పడి వివిధ కాలనీల్లోని వినియోగదారుల నుండి వివరాలను మొబైల్ యాప్‌లో నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు వివరాలను విద్యుత్ సర్వీసు నెంబర్‌కు లింక్ చేయాలని సూచించారు. వివరాల కోసం వచ్చే విద్యుత్ సిబ్బందికి సహకరించాలని వినియోగదారులను కోరారు. కార్యక్రమంలో ఏఓ ఈశ్వర్, ఏఏఓ తుకారాం, విద్యుత్ శాఖ సిబ్బంది సురేష్ పాల్గొన్నారు.



నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

కుమురంభీం ఆసిఫాబాద్

శనివారం | ఫిబ్రవరి 10, 2024 | www.navatelangana.com

స్వయం ఉపాధిపై యువత దృష్టి సారించాలి

ఆసిఫాబాద్: యువకులు పారిశ్రామికవేత్తలుగా ఎదిగి పది మందికి ఉపాధి కల్పించాలనే సంకల్పంతో ముందడుగు వేయాలని, దీని కోసం స్వయం ఉపాధిపై దృష్టి కేంద్రీకరించాలని సిర్పూర్ మిల్లు భారతీయ యువ శక్తి ట్రస్ట్ ప్రతినిధి శంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పిఎం కౌశల్ కేంద్రంలో నిర్వహించిన స్వయం ఉపాధిపై అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయం ఉపాధిపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. అప్పుడే ఇతరులకు పని కల్పించిన వారవుతారని తెలిపారు. ఇందుకు అవసరమైన సహాయ సహకారాలు సంస్థ తరపున అదించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పిఎంకేకే శిక్షణ కేంద్రం నిర్వాహకుడు అధ్యాపకులు నితేష్, నరేష్, ట్రస్ట్ ప్రతినిధులు నిఖిల్, మంతెన శంకర్ పాల్గొన్నారు.



పలు అభివృద్ధి పనులు ప్రారంభం

నవతెలంగాణ - రెబ్బెన

మండలంలోని కొమురవెల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్సీకాలనీలో రెండు సీసీ రోడ్లకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావు శుక్రవారం భూమిపూజ చేశారు. ఎన్ఆర్ఈజీయస్ కింద ఒక్కో రోడ్డుకు రూ.5లక్షలు మంజూరయ్యాయి. ఎస్సీ కాలనీలో ఎన్నో సంవత్సరాలు రోడ్లు లేక కాలనీ వాసులు అనేక ఇబ్బందులకు గురయ్యారని, ఎన్నో ఏండ్ల తర్వాత కల నెరవేరుతోందని సంతోషం వ్యక్తం చేశారు. సాధ్యమైనంత త్వరగా ఈ పనులు పూర్తిచేస్తామని ఆయన అన్నారు. అలాగే గ్రామంలో ఉన్న నీటి సమస్యను కూడా పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలో పొందుపరిచిన ఆరు గ్యారెంటీలలో ప్రభుత్వం ఇప్పటికే రెండు హామీలను ప్రారంభించిందని, ఈ 15 రోజుల్లో మరో రెండు హామీలు ఉచిత విద్యుత్, గృహలక్ష్మి కింద రూ.500కే గ్యాస్ సిలిండర్‌ను కూడా అందించే ప్రణాళికలు ప్రభుత్వం సిద్ధం చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కొండపల్లి ప్రత్యేక అధికారి మంజుల, మాజీ సర్పంచ్ పెద్దింటి శ్రీకాంత్, ఎంపీటీసీ దుర్గం రాము, సెక్రటరీ రవీందర్, మడల అధ్యక్షుడు ఎల్.రమేష్, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గం రేవాజీ, నాయకులు ఆనంద్‌రావు పాల్గొన్నారు.



ఇన్‌స్పైర్ రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఇన్స్పైర్ మనక్ పోటీలకు జిల్లాలోని 9 పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. జిల్లా ఇన్చార్జి విద్యాధికారి ఉదయబాబు, జిల్లా సైన్స్ అధికారి మధుకర్ ఇన్స్పైర్ మనక్ కాంపిటీషన్స్ 2022 -23వ సంవత్సరం కు సంబంధించి ఈ ఫిబ్రవరి 7, 8 తేదీలలో ఆన్లైన్లో నిర్వహించబడినవని ఈ పోటీలలో జిల్లాలో 95 ప్రాజెక్టులు ప్రదర్శించబడినవన్నారు. వీనిలో నుండి 9 ప్రాజెక్టులు రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ మనక్ కాంపిటేషన్ కి ఎన్నికైనవని తెలిపారు. ఎన్నికైన విద్యార్థులు రాష్ట్ర జాతీయ స్థాయిలలో మంచి ప్రతిభను కనబరచాలని కోరారు.

ఎంపికైన వారి వివరాలు

9మంది ఎంపిక కాగా వారిలో జవహర్ నవోదయ విద్యాలయం, కాగజ్ నగర్ కు చెందిన ముఖం అక్షర పటేల్, అబ్జిత్ అంజలి, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ సిర్పూర్ (టి) సోలంకె శాలిని, ప్రభుత్వ ఉన్నత పాఠశాల న్యూ కాగజ్ నగర్ నుండి లింగంపల్లి అక్షయ్, ముత్యంపేట జెడ్పిఎస్ఎస్ నుండి మంకర్ ప్రవీణ్, ఆసిఫాబాద్ సరస్వతి శిశు మందిర్ హై స్కూల్ నుండి కంద్రె కనిష్క కుమారి, ప్రభుత్వ ఉన్నత ఆశ్రమ పాఠశాల బాలికలు ఆసిఫాబాద్ నుండి ధరావత్ మేఘన, సెయింట్ క్లారెట్ ఉన్నత పాఠశాల కాగజ్ నగర్ నుండి కీర్తి మండల్, జెడ్పిఎస్ఎస్ రాస్పెల్లి నుండి పెరిక శ్రీజ ఉన్నారు.

రేషన్ డీలర్‌పై కేసు నమోదు

నవతెలంగాణ-కౌటాల

తుమ్మిడిహెట్టి రేషన్ డీలర్ పైడి శ్రీనివాస్‌పై 6ఎ కేసు నమోదు చేసినట్టు ఎన్ఫోర్స్‌మెంట్ డీటీలు శ్రీనివాస్, రాజ్‌కుమార్, శ్యామ్‌లాల్ తెలిపారు. కార్డుదారుల నుండి తక్కువ ధరకు పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు అధిక ధరకు దళారులకు విక్రస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు దుకాణాన్ని తనిఖీ చేశారు. 2.04 క్వింటాళ్ల బియ్యం ఎక్కువగా ఉన్నట్టు గుర్తించారు. దీంతో డీలర్‌పై కేసు నమోదు చేశామని తెలిపారు.

డిజిటల్ లావాదేవీలపై అవగాహన

నవతెలంగాణ-ఆసిఫాబాద్

రైతులు ఆర్థిక అక్షరాస్యత డిజిటల్ లావాదేవీలపై అవగాహన కలిగి ఉండాలని నాబార్డ్ డీడీఎం వీరభద్ర రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని సహకార బ్యాంక్ ఆవరణలో రైతులకు డిజిటల్ లావాదేవీలపై నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ రకాల రుణాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. డిజిటల్ లావాదేవీలు పెరుగుతున్న తరుణంలో రైతులు వాటిని వినియోగించుకొని ముందుకు సాగాలన్నారు. బ్యాంకులు అందిస్తున్న వడ్డీ రాయితీలకు సంబంధించిన వివిధ రకాల పథకాలను వివరించారు. అంతకుముందు నాబార్డ్ ఎఫ్ఎల్సి అంజన్న మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా బ్యాంకుల్లో పొదుపు ఖాతాలు కలిగి ఉండాలన్నారు. ఆదాయంలో కొంత భాగాన్ని పొదుపు చేసే విధంగా అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంకు మేనేజర్ అనిల్‌కుమార్, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, ఫీల్డ్ ఆఫీసర్ రాజేంద్ర కుమార్, సంఘం డైరెక్టర్లు ఆశన్న, మధుకర్, మురళీకృష్ణ, శంకర్, దేవన్న, సెక్రెటరీ వెంకటరమణ పాల్గొన్నారు.

రేపటి బహిరంగ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

కాగజ్‌నగర్ పట్టణంలో ఈ నెల 11న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాజేందర్ కోరారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను నాలుగు కోడ్‌గా మార్చే నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, ప్రతి కార్మికుడికి ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ కల్పిస్తూ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ విధానం రద్దుచేసి ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్లతో సమావేశం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. బహిరంగ సభకు సిఐటియు ఆల్ ఇండియా కోశాధికారి సాయిబాబు హాజరవుతున్నారన్నారు. జిల్లాలోని కార్మిక కర్షక సంఘాల నాయకులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు పెరిక శ్రీకాంత్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి ఆనంద్‌రావు, మండల కోశాధికారి సదయ్య, జీపి యూనియన్ నాయకులు సమ్మయ్య, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

10వ తరగతి విద్యార్థులకు అవగాహనా సదస్సు

నవతెలంగాణ - కౌటాల

10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వేకువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన తరగతులు నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ మండల కోఆర్డినేటర్ మార్త రమేష్ తెలిపారు. మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల 10వ తరగతి విద్యార్థులను వార్షిక పరీక్షలంటే భయం లేకుండా ఉండడానికి అవగాహన సదస్సుకు తీసుకురావాలని తెలిపారు. జగదాంబ ఫంక్షన్‌హాలులో శనివారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభమవుతుందని, ప్రతి ఉన్నత పాఠశాల నుండి 10వ తరగతి విద్యార్థులను ఉపాధ్యాయులు తీసుకురావాలని ఆయన కోరారు.

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

- ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కడే హేమంత్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

వచ్చే పార్లమెంట్ ఎన్నికలకు పూర్తిస్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని కలెక్టర్ బొర్కడే హేమంత్ అన్నారు. శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి మాస్టర్ ట్రైనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో విధులు నిర్వహించే సెక్టోరల్ అధికారులు, ప్రిసైడింగ్, అదనపు ప్రిసైడింగ్ అధికారులు, ఇతర ఎన్నికల సిబ్బందికి ఎన్నికల నియమావళి, విధుల నిర్వహణ, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల నిర్వహణపై పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వాలని తెలిపారు. సహాయక పోలింగ్ కేంద్రాల ఏర్పాటుతో జిల్లాలో పోలింగ్ కేంద్రాలు పెరిగాయని, సెక్టోరల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున అందరికీ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల నిర్వహణపై అవగాహన కల్పించడం, శిక్షకుల బాధ్యత అని పేర్కొన్నారు. మొదటగా సెక్టోరల్ అధికారులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, అనంతరం ప్రిసైడింగ్, అదనపు ప్రిసైడింగ్ అధికారులు, ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇవ్వాల్సి ఉన్నందున మాస్టర్ ట్రైనర్లు సిద్ధంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ రోజున ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలలో సమస్య తలెత్తినట్లయితే పోలింగ్ ప్రక్రియలో అంతరాయం లేకుండా వెంటనే పనిచేసే, మార్చే విధంగా సెక్టోరల్, ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ అందించాలని, ప్రిసైడింగ్ డైరీలో ప్రతి సమాచారాన్ని నమోదు చేసే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, మాస్టర్ ట్రైనర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

బొగ్గు బ్లాకుల వేలం ప్రక్రియను వెంటనే నిలిపేయాలి

- 16న దేశవ్యాప్త సమ్మె సింగరేణిలో జయప్రదం చేయాలి



నవతెలంగాణ - రెబ్బెన

సింగరేణిలో బొగ్గు బ్లాకుల వేలం పాట ఆపివేసి సంస్థకే కేటాయించాలని, అలాగే వేలం పాటలో సింగరేణి యాజమాన్యం పాల్గొనే విధంగా ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని ఏఐటీయూసీ బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు బోగె ఉపేందర్ అన్నారు. శుక్రవారం గోలేటి సీహెచ్‌పీలో కార్మికులతో కలిసి సమ్మె వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 16వ తేదీన జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌లో సింగరేణి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల తెచ్చిన హిట్ అండ్ రన్ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కోలిండియాలో నడుస్తున్న 160 బొగ్గు గనులను క్యాపిటల్ మానిటైజేషన్ పేరుతో అమ్మివేస్తుందని, కొత్తగా మైన్స్‌ను కేటాయించడంలేదని, సింగరేణిలో ప్రయివేటీకరణను వెంటనే ఆపివేయాలని తెలిపారు. కార్పొరేట్లకు మోడీ ప్రభుత్వం ఊడిగం చేస్తోందన్నారు. సింగరేణిలో కార్మికుల సొంతింటి పథకాన్ని అమలు చేయాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేసి 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, 2021లో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఐదు కనీస వేతన జీవోలను వెంటనే గెజిట్ చేసి అమలు చేయాలని పేర్కొన్నారు. కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటా ఇవ్వాలని, కాంట్రాక్టు కార్మికులకు జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కనీస పెన్షన్ రూ.10 వేలు ఇవ్వాలని, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగులను, కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక బాధ్యత పథకాన్ని ప్రవేశపెట్టాలని, అన్ని రకాల ఆహార వస్తువులపై జీఎస్‌టీని ఉపసంహరించుకోవాలన్నారు. కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కోల్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ అధ్యక్షుడు అరికిల్ల స్వామి, కార్యదర్శి లక్ష్మీనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుపతి, కార్మికులు సత్తయ్య, శ్రీనివాస్, తిరుపతి, రవి పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం

- పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ఏటుకూరి శ్రీనివాస్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేయడమే తమ లక్ష్యమని పిఆర్టియు టిఎస్ జిల్లా అధ్యక్షుడు ఏటుకూరి శ్రీనివాసరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘ భవనం ఆవరణలో నిర్వహించిన సంఘం ఆవిర్భావ వేడుకలకు జిల్లా ప్రధాన కార్యదర్శి అదే ప్రకాష్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సంఘం ప్రారంభించి 52 సంవత్సరాలైందని, ఈ కాలంలో అనేక ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం కృషి చేసి విజయం సాధించామన్నారు. రాష్ట్రంతో పాటు ఆసియా ఖండంలోనే అతిపెద్ద సంఘంగా తమ సంఘం ఉందన్నారు. ప్రభుత్వాలతో సంబంధం లేకుండా ప్రతి ప్రభుత్వ హయాంలో సమస్యలు పరిష్కరించేలా కృషి చేశామన్నారు. ఉపాధ్యాయుల ఆర్థిక జీవన విధానం మెరుగుపరచడం కోసం, ఆర్థిక ప్రగతిని సాధించటం కోసం ప్రభుత్వంతో ఒప్పించి అనేక పిఆర్సిలను, ఆర్థిక సౌకర్యాలను సమకూర్చిందన్నారు. వేలాది మందికి పదోన్నతులు కల్పించే విధంగా కృషి చేసిన ఘనత తమదేనన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యార్థుల్లో విద్యా ప్రమాణాల పెంపు కొరకు అనేక పథకాల అమలుకు కృషి చేసి రాష్ట్రంలోను, దేశంలోనూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నట్లు వివరించారు. పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని, కంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీంను రద్దు చేసే విధంగా సంఘం కృషి చేస్తుందని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే రిలీజ్ చేయాలని, 317 ద్వారా వచ్చిన ఇతర జిల్లాల ఉపాధ్యాయులు సొంత జిల్లాలకు బదిలీలు కల్పించాలని, కేజీబీవీ, ఐటీడీఏ, సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు రెగ్యులర్ స్కేల్ వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూనే వాటి సాధన కోసం భవిష్యత్తులో ప్రభుత్వంతో మాట్లాడి సాధిస్తామన్నారు. ఆవిర్భావ వేడుకల సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా విద్యాధికారి ఉదయబాబు, ఉపాధ్యాయులు సంఘం జిల్లా నాయకులు గడ్డం భిక్షపతి, ఇందారపు ప్రకాష్, పి.సాంబశివరావు, రాంటెంకి దేవాజీ, రాంటెంకి బాబురావు, నరులే ప్రకాష్, జాదవ్ సంతోష్, లకావత్ శంకర్, ఎనుగంటి భిక్షపతి, చునార్కర్ అనిల్, ఉప్రే వినేష్, రతన్ గైన్, పత్తిపాక శ్రావణ్, చునార్కర్ అనిల్, సత్యనారాయణ, లెవన్ కుమార్, జటోత్ గోవింద్, చునార్కర్ చైతన్యకుమార్, విజయేష్, కృష్ణమూర్తి, వివేక్, ప్రశాంత్, దినేష్, సంతోష్, చరణ్, రాకేష్ గుప్తా, వినయ్, ప్రభాకర్, సత్యనారాయణ, ప్రభాకర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అత్యుత్తమ బోధన అందించాలి



ఆసిఫాబాద్ : ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శుక్రవారం ఆసిఫాబాద్ మండలంలోని కోసర గ్రామపంచాయతీలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని తెలిపారు. తరగతిలో బోధన ఉపకరణాలపై 1,3 విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకుని తరగతి గదిలోని జ్యూట్‌లో విద్యార్థుల స్థాయిని బట్టి పుస్తకాల అమరిక విధానాన్ని వివరించారు. ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది కచ్చితంగా సమయపాలన పాటించాలని, విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలోని వాటర్ షెడ్ పథకం, పిఎంకెఎస్‌వై 2-0 కింద చేపట్టే ఊట కుంట పనులను పరిశీలించి పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించారు. ఈ పథకం వల్ల కలిగే లాభాలను ప్రజలకు వివరించాలని అధికారులను ఆదేశించారు. కమ్యూనిటీ షెడ్లను పరిశీలించారు.

16న చేపట్టే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-కెరమెరి

ఈ నెల 16న చేపట్టే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాజేందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 ఏండ్లు కావస్తున్నా పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. పోరాడి సాధించుకున్న 44 చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చిందని పేర్కొన్నారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నా ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని కార్మికులు పోరాటం చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. పదేళ్ల బిజెపి ప్రభుత్వ పాలనలో కొత్త పరిశ్రమల ఊసే లేదని విమర్శించారు. ఉన్న పరిశ్రమలను ప్రైవేటీకరిస్తోందని తెలిపారు. 16న చేపట్టే దేశవ్యాప్త సమ్మెలో జిల్లాలోని అన్ని మండలాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పేర్కొన్నారు. సమ్మెలో భాగంగా ఈ నెల 16న కాగజ్‌నగర్‌లో నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కుటికల ఆనందరావు, దినేష్, సుదర్శన్ పాల్గొన్నారు.

టెక్నికల్ కోర్సు శిక్షణలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

నిరుద్యోగ యువత టెక్నికల్ కోర్సు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా టాస్క్ రీజనల్ సెంటర్ మేనేజర్ సాయికుమార్ తెలిపారు. జిల్లాలోని బెండరలో గల ఆదర్శ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు టాస్క్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్నికల్ కోర్సులో భాగంగా సి, సిప్లస్, జావా, పైథాన్ వంటి మరిన్ని టెక్నికల్ కోర్సుల శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ టెక్నికల్ కోర్సు శిక్షణలు ప్రారంభం అయ్యాయని, వాటిలో శిక్షణ పొందడానికి టాస్క్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు. ఏవైనా సందేహాలుంటే 9502786438 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కనకయ్య, కళాశాల కోఆర్డినేటర్ రమేష్, సహాయకుడు మారుతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


మల్టీ డిపార్టుమెంట్ కమిటీ సమావేశం



నవతెలంగాణ - రెబ్బెన

బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులలో శుక్రవారం జరిగిన మల్టీ డిపార్టుమెంట్ అధికారులు సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బెల్లంపల్లి ఏరియా జీఎం డి రవిప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ నిజాయితీగా మన సంస్థ అనుకోని పనిచేయాలన్నారు. సింగరేణి సంస్థ గతంలో సాధించిన లక్ష్యాలు, భవిష్యత్తులో లక్ష్యాల సాధనకు పనితీరును క్లుప్తంగా వివరించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా, ఉద్యోగులు, యంత్రాల పనితీరు, గణాంకాల గురించి కార్మికులకు క్లుప్తంగా వివరించారు. సంస్థ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన కార్యాచరణపై ఉద్యోగుల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్ తరాలకు సింగరేణి సంస్థకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎస్ఓటు జీఎం నాయిని ఉమాకాంత్, ఏజీఎం(ఈఅండ్ఎం) తిరుమలరావు, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్‌కుమార్ బెహెరా, ఏరియా సర్వే అధికారి చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, జీఎం కార్యాలయంలోని అన్ని విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.

బాల్క సుమన్‌పై కేసు నమోదు చేయాలి



నవతెలంగాణ - చింతలమానేపల్లి

చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడంపై కాంగ్రెస్ నాయకులు శివాజీ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్క సుమన్ మాటలను అదుపులో పెట్టుకోవాలన్నారు. బీఆర్ఎస్ అధిష్టానం నేర్పిన సంస్కృతి ఇదేనా? అని ప్రశ్నించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లోడెల్లి ప్రవీణ్, జునుగరి శేఖర్, కొండు శంకర్, బూసి తిరుపతి, లత్కరి మహేష్, చాప్లే శ్రీనివాస్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
శనివారం | ఫిబ్రవరి 10, 2024 | www.navatelangana.com

బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకతపై అవగాహన

నవతెలంగాణ-నస్పూర్



బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతపై మల్టీ డిపార్ట్‌మెంట్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు శ్రీరాంపూర్ ఏరియా జీఎం సంజీవరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆర్కే-6,7 గనులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జి ఎం మాట్లాడుతూ గనులలో ఉత్పత్తి, ఉత్పాదకత పెంచి లక్ష్యాలని అధిగమించడం, నాణ్యత ప్రమాణాల పెంపు, సంక్షేమం అంశాలపైన ప్రణాళికలను రూపొందించి ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం రఘుకుమార్, ఏఐటిసి బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా పాల్గొన్నారు.

హోటల్ నిర్వాహణకు లైసెన్సులు తప్పనిసరి

నవతెలంగాణ-జన్నారం



హోటల్స్, బేకరీ, దుకాణాల నిర్వాహణకు లైసెన్సులు తప్పనిసరి కలిగి ఉండాలని మంచిర్యాల జిల్లా ఫుడ్ ఇన్స్‌పెక్టర్ నరేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని పలు హోటళ్ల, దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. హోటళ్లలో చిన్న పిల్లలను పనిలోకి తీసుకో వద్దని హెచ్చరించారు. శుచిశుభ్రత పాటించాలన్నారు. నాణ్యమైన పదార్థాలనే ఉంచాలని సూచించారు. లైసెన్సులు లేని పలు హోటళ్ల యజమానులపై బేకరీ యజమానులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి తప్పనిసరిగా లైసెన్సులు కలిగి ఉండాలన్నారు. తిను బండారాలపై ఈగలు దోమలు వాలకుండా చూసుకోవాలన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆర్కే ఓసీపీ గనిపై మల్టీ డిపార్ట్‌మెంట్ సమావేశం



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

సింగరేణి సంస్థ సీఎండీ బలరాం నాయక్ ఆదేశాలమేరకు శుక్రవారం ఆర్కే ఓసీపీ గనిపై మల్టీ డిపార్ట్‌మెంట్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఏ.మనోహర్ కమిటీ చైర్మన్ ఎస్ఓటు జీఎం ఏ.రాజేశ్వర్‌రెడ్డి, ఆధ్వర్యంలో కార్మికులకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు కార్మికులతో కంపెనీ ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను సాధించిన విషయాలను, భూగర్భ, ఓపెన్ కాస్ట్ గనులలో యంత్రాల వినియోగం సింగరేణిలో అమలు చేస్తున్న సంక్షేమ ఫైనాన్సు విషయాలను విపులంగా చర్చించారు. కంపెనీ భవిష్యత్తు ప్రణాళికలు కంపెనీ ముందున్న లక్ష్యాలను సవాళ్లను సాధించడానికి చేయాల్సిన పనులపై చర్చించారు. గని కార్మికులు కంపెనీకి సూచించిన సలహాలు, సూచనలు పాటించడం వల్ల ఉత్పత్తి ఉత్పాదకత పెరుగుతుందని, తెలిపారు. కార్మికులు నిబద్ధతతో తమకు కేటాయించిన పనులు చేయడం వలన అనుకున్న లక్ష్యాలను చేరడానికి తమ పనితనాన్ని మెరుగుపరచుకోవడంలో లక్ష్యాలను చేరుకోవడం సులువవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఆంజనేయులు, సీఎంఓఏఐ అధ్యక్షుడు సత్యారి రమేష్, ఆర్కే ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు, ఏజీఎం ఈ అండ్ ఎం ఎం.నాగరాజు, ఆర్పీఎస్కే ప్రసాద్ డీజీఎంఎఫ్ అండ్ ఏ పి.రాజన్న, డీజీఎం ఐఈడి మైత్రేయ బంధు, గని మేనేజర్ సి.హెచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణలో ప్రత్యేక శ్రద్ధ వహించండి

నవతెలంగాణ-తాండూర్

రానున్న ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని గ్రామపంచాయతీ పరిధిలో నాటిన మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అచలాపూర్ గోపాల్‌నగర్ పంచాయతీల ప్రత్యేక అధికారి, తహసీల్దార్ ప్రవీణ్ తెలిపారు గురువారం మండలంలోని అచలాపూర్, గోపాల్ నగర్ పంచాయతీలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవెన్యూ ప్లాంటేషన్ నర్సరీ మొక్కల సంరక్షణలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. నర్సరీ మొక్కలపై షెడ్ నెట్స్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. నర్సరీ బెడ్స్‌లోని కలుపును ఎప్పటికప్పుడు తీసివేసి మొక్కలకు వెంట వెంటనే నీటిని పట్టించాలని తెలిపారు. స్మశాన వాటిక సెగ్రికేషన్ షెడ్లను సందర్శించారు. పంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు. ఆయన వెంట కార్యదర్శి వసంత, మల్టీపర్పస్ వర్కర్లు ఉన్నారు ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తాండూర్ పంచాయతీలోని పలు అభివృద్ధి పనులను పర్యవేక్షించారు.

ఐటిఐ అభ్యర్థులకు జాతీయ అప్రెంటిషిప్ మేళా

నవతెలంగాణ-మందమర్రి

ఐటిఐ అభ్యర్థులకు జాతీయ అప్రెంటిషిప్ మేళా-2024 నిర్వహిస్తున్నట్లు మందమర్రి ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ జి దేవానంద్ తెలిపారు. మందమర్రి ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాల మందమర్రి ప్రిన్సిపాల్ జి దేవానంద్ మాట్లాడుతూ ఐటిఐ పూర్తి చేసిన అభ్యర్థులకు ప్రభుత్వ ఐటిఐ కళాశాల మందమర్రిలో ఫిబ్రవరి 12 సోమవారం జాతీయ అప్రెంటిషిప్ మేళా-2024 నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేళాలో ప్రముఖ బహుళ జాతీయ సంస్థలు పాల్గొంటాయని ఐటిఐ పాసైన విద్యార్థులందరూ పాల్గొనవచ్చునని పేర్కొన్నారు. రెస్యూమ్/బయోడాటా, అప్రెంటిషిప్, ఎస్ఎస్సి మెమో, ఐటిఐ మెమో, ఎన్టీసీ సర్టిఫికెట్, క్యాస్ట్ సర్టిఫికెట్, బ్యాంక్ పాసుబుక్ కాపీ, రెండు ఫొటోలను మేళాకు తీసుకురావవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-వేమనపల్లి

అభివృద్ధి పనుల్లో భాగంగా శుక్రవారం మండలంలోని గొర్లపల్లి, సుంపుటం, బుయ్యారం, సూరారం, జిల్లెడ, నాగారం గ్రామపంచాయతీలలో రూ.1.15 కోట్ల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్ల పనులను జడ్పీటీసీ రుద్రభట్ల స్వర్ణలత, నీల్వాయి ఎంపీటీసీ రుద్రభట్ల సంతోష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అభివృద్ధి పనులు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సయ్యద్ సాబీర్‌అలీ, పంచాయతీ కార్యదర్శి సంతోష్ రెడ్డి, నీల్వాయి మాజీ సర్పంచ్ గాలి మధు, గొర్లపల్లి ఎంపీటీసీ అదే చంద్రకళ శంకర్, చెన్నూరి పురుషోత్తం, కుబిడే కిష్టయ్య నాణేష్, మోర్ల రమేష్, ఇగురం జగన్, కొట్రంగి శ్రీనివాస్, ముల్కల సత్యనారాయణ, నైతం శంకర్, గట్టయ్య, సుధాకర్ రెడ్డి, మధుకర్ గౌడ్, శంకర్, దామోదర్ రెడ్డి,దుర్గం జనార్దన్, కొండే శ్రీకాంత్, నాయిని శంకర్ పాల్గొన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- ఆశా వర్కర్ల రెండు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలి
- కలెక్టరేట్ ఎదుట ఆశా వర్కర్ల ధర్నా ఏఓకు వినతి

నవతెలంగాణ-నస్పూర్





ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని, అలాగే రెండు నెలల పెండింగ్ వేతనాలు, ఎండీఏ, లెప్రసీ డబ్బులు చెల్లించాలని ఆశా వర్కర్ల యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సమ్మక్క, శోభ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, ఏఓకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఆశా వర్కర్లకు గత డిసెంబర్, జనవరి 2 నెలల పారితోషకాలు ప్రభుత్వం ఇంకా చెల్లించలేదని, దీంతో కుటుంబ పోషణ భారమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం అప్పులు చేసి బతకవలసిన దుర్భర పరిస్థితిలో ఆశ వర్కర్లు నెట్టబడుతున్నారన్నారు. గత 18 సంవత్సరాల నుంచి ఆశా వర్కర్లు పనిచేస్తున్నారని, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారని, కనీస వేతనం కూడా చెల్లించడం లేదని, పీఎఫ్,ఈఎస్ఐ లేదని, ఉద్యోగ భద్రత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని పారితోషకం పేరుతో ఆశ వర్కర్లని శ్రమదోపిడికి గురిచేస్తుందని, ఒకవైపు నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాలు అంటుతున్నాయని ఇలాంటి సందర్భంలో కూడా పారితోషకాలు సమయానికి రాకపోతే ఎలా బతకాలని రాష్ట్రవ్యాప్తంగా ఆశ వర్కర్లు ఆందోళన చెందుతున్నామన్నారు. అనంతరం సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో గతంలో ఎండీఏ, లెప్రసీ సర్వేలు చేసిన ఆశలకు అధికారులు ఇంకా డబ్బులు చెల్లించలేదని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ స్పందించి గతంలో సమ్మెలో ప్రభుత్వ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు సరోజ, నీరజ, పద్మ కిరణ్ కుమారి, స్వప్న, వజ్రదేవి, భారతి, సుజాత, పుష్ప, భాగ్య పాల్గొన్నారు.

ముల్కల్ల రెసిరెన్సియల్లో జాతీయ ఫుడ్ కమిషన్ చైర్మన్ తనిఖీ

నవతెలంగాణ-హాజీపూర్



ముల్కల్ల సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో శుక్రవారం జాతీయ ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. నవతెలంగా పత్రికలో "మీ పిల్లలైతే ఇదే పెడతారా" శీర్షికన ప్రచురితమైన కథనం ఆయన దృష్టికి వెల్లడంతో అదనపు కలెక్టర మోతీలాల్, డీఆర్‌డీఓ శేషాద్రితో కలిసి ఆ గురుకులాన్ని తనిఖీ చేశారు. పిల్లలకు నాణ్యమైన భోజనం పెట్టకపోతే ఎలా అంటు ప్రిన్సిపల్ మోహన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వంట శాలను, డైనింగ్ హాల్, వాష్ రూమ్స్, తరగతి గదులను పరిశీలించారు. 40 మంది విద్యార్థులు ఉన్న గదిలో ఒకటే లైట్ ఉండటంతో అసహనం వ్యక్తం చేశారు. వాష్ రూమ్స్ అపరిశుభ్రతపై శానిటేషన్ సిబ్బందిని మందలించారు. కిచెన్‌లో కుళ్ళిన కూరగాయలను పరిశీలించి కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల కడుపు కొట్టి ఏం సంపాదిస్తారు అని మండిపడ్డారు. అసలు మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని విద్యార్థులు తెలిపారు. ఫుడ్ కాంట్రాక్టర్ ,కిచెన్ నిర్వాహకులు పొంతన లేని సమాధానాలు చెప్పడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు.

వారం రోజుల లోగా సమగ్ర విచారణ జరిపించాలి

ముల్కల్ల సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల,కళాశాలలో విద్యార్థుల సమస్యలపై, ఆర్సీఓ, ప్రిన్సిపల్, సిబ్బంది, ఫుడ్ కాంట్రాక్టర్‌ల నిర్లక్షంపై వారం రోజుల లోగా సమగ్ర విచారణ జరిపి నివేదిక అందజేయాలని ఉన్నతాధికారులను కోరారు. బాధ్యులు ఎవరైనా సరే సస్పెండ్ చేయడమా, లేదా బదిలీ చేయడమా అనేది వారం రోజుల్లో తేల్చాలని తెలిపారు.

దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేద్దాం : సీఐటీయూ



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

ఈ నెల16న జాతీయ కార్మిక సంఘాలు చేసట్టే దేశవ్యాప్త సమ్మెను సింగరేణి కార్మిక, కర్షకులు కలిసి కట్టుగా విజవంతం చేద్దామని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు కోరారు. శుక్రవారం ఆర్కే ఓపెన్‌కాస్టులో సీఐటీయూ మందమర్రి బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకట స్వామి, సీనియర్ నాయకులు సంజీవ్‌లు కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ వ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులు బొగ్గు బావులను వేలం పాట వేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, హెచ్ఎంఎస్ సంఘాలతో పాటు రైతు సంఘాలు చేస్తున్న సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. మోడీ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చినాక నడుస్తున్న కోల్ ఇండియాలో నడుస్తున్న బొగ్గు బావులను సైతం వేలంపాటలో పెట్టి సింగరేణి సంస్థ ఎక్స్‌ప్లోరేషన్ ద్వారా ఖర్చు చేసిన నాలుగు బొగ్గు బావులను కూడా వేలం పాటలో పెట్టి బడా కార్పొరేట్లకు పెట్టుబడిదారులకు అప్పగించే విధంగా వేలంపాట చట్టాన్ని తీసుకువచ్చారని మండిపడ్డారు. కాంట్రాక్టు కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలతో పాటు అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనం కూడా లేకుండా చేస్తున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థల తోపాటు ప్రయివేటు సంస్థల్లో పనిచేస్తున్న కార్మిక వర్గం వ్యతిరేకిస్తూ చేస్తున్న సమ్మెకు రైతు సంఘాలు సైతం మద్దతు తెలుపుతున్నందున సింగరేణిలోనూ పెండింగ్ సమస్యలైన అలవెన్స్ లపై ఐటి మాఫీ సొంతింటి పథకం వంటి సమస్యలపై కార్మికులందరూ కలిసి వచ్చి దేశవ్యాప్తంగా చేస్తున్న సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఆర్కే ఓసీపీని సందర్శించిన ప్రాజెక్టు డైరెక్టర్

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

ఆర్కే ఓసీపీని శుక్రవారం ప్రాజెక్టు డైరెక్టర్ అండ్ ప్లానింగ్ ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి, మందమర్రి జనరల్ మేనేజర్ ఎ.మనోహర్ సందర్శించారు. డైరెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి ముందుగా ఓపెన్ కాస్ట్ యొక్క మ్యాప్‌లను పరిశీలించారు. అనంతరం యంత్రాల పనితీరును మెరుగుపరిచి, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం రాజేశ్వర్‌రెడ్డి, ఆర్కే ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు, ఏజీఎం నాగరాజు, గని మేనేజర్ సి.హెచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు



నవతెలంగాణ-జన్నారం

మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని మండల ఎస్సై సర్కార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో గల ఆటో స్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లకు ట్యాక్సీ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వాహనదారుడు తప్పకుండా అన్ని రకాల ధ్రువపత్రాలు కలిగి ఉండాలన్నారు. రోడ్డు సేఫ్టీ నియమాలు పాటించాలని సూచించారు. వాహనాలలో పరిమితికి మించి ప్యాసింజర్‌ను ఎక్కించుకోవద్దని అన్నారు. తాగి వాహనాలు నడిపి ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. కార్యక్రమంలో పోలీసులు ఆటో టాక్సీ డ్రైవర్లు పాల్గొన్నారు.

పేద కుంటుంబాలకు చేయూత

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని రోటిగూడా గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు రోటిగూడా సామాజిక సంక్షేమ కమిటీ సభ్యులు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. శుక్రవారం గ్రామంలోని 20 నిరుపేద కుటుంబాలకు రూ.50 వేలు విలువచేసే బియ్యం బస్తాలు, నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఉప్పు శ్రీనివాస్, సేపూరి గోపాల్, పి.శ్రీనివాస్, జి.సత్తయ్య, పి.శ్రీనివాస్, జి.సత్తయ్య, ఓ.మల్లేష్, ఎస్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎంపీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ కనుమరుగు

- ధాన్యం తరుగు డబ్బులు ఎవరి జేబులోకి వెళ్లాయి
- ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

నవతెలంగాణ-హాజీపూర్



రాబోవు పార్లమెంట్ ఎన్నికల తరువాత బీఆర్ఎస్ కనుమరుగు కావడం తథ్యమని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్‌రావు వ్యాఖ్యానించారు. శుక్రవారం మంచిర్యాల, నస్పూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నిక సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన సభలో ప్రేమ్ సాగర్ రావు పాల్గొన్నారు. బీఆర్ఎస్‌కు ప్రజల్లో ఆదరణ తగ్గడంతో ఆ పార్టీ నేతలు సందిగ్ధంలో పడ్డారని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అక్రమాలకు పాల్పడిన బీఆర్ఎస్ నేతలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతుల నుంచి ధాన్యం తరుగు పేరుతో రైతుల నుంచి దోచుకున్న సొమ్ము ఎవరి ఖాతాలో పడిందో ఆ పార్టీ నేతలు జావాబు ఇవ్వాలని నిలదీశారు. డీసీఎంఎస్‌లో జరిగిన అక్రమాల పుట్టను తవ్వితీస్తానని ఇప్పటికే డీలర్ షిప్ తీసుకున్న వారు డబ్బులు వాపస్ తీసుకోవాలని సూచించారు. సింగరేణి ఉద్యోగి చనిపోయాడని దొంగ డెత్ సర్టిఫికెట్ పొంది ఉద్యోగం పొందిన యువతిపై విచారణ జరుగుతుందని ఆమెకు సహకరించిన వారి గుట్టు బయటపడుతుందని తెలిపారు. ఉత్తర తెలంగాణలో ఎక్కడా లేని విధంగా మంచిర్యాల పురపాలక సంఘం భవనం నిర్మిస్తానని హామీ ఇచ్చారు. అలాగే రెండు, మూడు రోజుల్లో ఐబీ స్థలంలో మాతా శిశు ఆస్పత్రి నిర్మిస్తానని వెల్లడించారు. అలాగే రాళ్ళవాగు ఇరువైపులా కరకట్ట నిర్మాణంకు అనుమతి రాగా నిధులు మంజూరు కావాల్సి ఉందన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక సదుపాయాలకు నిధులు మంజూరు కానున్నట్లు తెలిపారు. మంచిర్యాల పురపాలక సంఘంను కార్పొరేషన్ చేసి రాష్ట్రంలో నే నంబర్ వన్ మున్సిపాలిటీగా గుర్తింపు తెస్తానని తెలిపారు. మంచిర్యాలలో అదనంగా రెండు రైల్వే ఓవర్ బ్రిడ్జిలు నిర్మించడానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. అంతకు మందు నూతనంగా ఎన్నికైన మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ రావుల ఉప్పలయ్య, వైస్ చైర్మన్ సల్ల మహేష్, నస్పూర్ చైర్మన్ వేణు, వైస్ చైర్మన్ రాజితలను ఎమ్మెల్యే తో పాటు ప్రజాప్రతినిధులు, ఇతరులు సన్మానించారు.

దళితుల భూమిలో వెంచర్‌కు రోడ్డు నిర్మాణం

- అడ్డుకున్న యువకులపై కేసు నమోదు



నవతెలంగాణ-జైపూర్

వ్యవసాయ భూముల్లో వెంచర్లు ఏర్పాటు చేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు దళితులకు పంపిణీ చేసిన ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని రోడ్డు నిర్మించారని బీఆర్ఎస్ జడ్పీటీసీ మేడి సునిత తిరుపతి ఒక ప్రకటనలో ఆరోపించారు. మండల పరిధి ఎల్కంటి గ్రామ పంచాయతీ దళిత కాలనీతో కలుపుకుని వెంచర్ ఏర్పాటు చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారులకు స్థానిక నాయకులు సహకరించి ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి వెంచర్ వరకు రోడ్డు నిర్మించారని పేర్కొన్నారు. ఎల్కంటి శివారు ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 227లో ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వ పరంగా భూమిని పంపిణీ చేసినట్లు తెలిపారు. కాగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఏర్పాటు చేసిన వెంచర్‌కు వెల్లడానికి దళితులకు పంపిణీ చేసిన భూమిని ఆక్రమించుకుని రోడ్డు నిర్మించారని ఆమె పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణాన్ని స్థానికంగా ఉన్న దళిత యువకులు అడ్డుకోగా వారిపై అక్రమంగా కేసులు నమోదు చేయించారని ఆమె తెలిపారు. దళితులకు జరిగిన అన్యాయంపై జిల్లా కలెక్టర్‌ను కలిసి పిర్యాదు చేయడం జరిగిందని వివరిస్తూ ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే స్పందించాలని కోరారు.

మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఏకగ్రీవం



నవతెలంగాణ-నస్పూర్

నస్పూర్ మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్‌గా సురిమిళ్ళ వేణు, వైస్ చైర్మన్‌గా గెల్లు రజిత ఎన్నికైనట్లు ప్రిసైడింగ్ అధికారి నరేందర్ తెలిపారు. గతంలో చైర్మన్‌గా ఉన్న ఈసంపల్లి ప్రభాకర్‌పై అవిశ్వాసం పెట్టగా శుక్రవారం ప్రిసైడింగ్ అధికారి నరేందర్ ఆధ్వర్యంలో ఓటింగ్ పద్ధతిన ఎన్నిక నిర్వహించగా బొద్దున సంధ్యారాణి వేణును చైర్మన్‌గా ప్రతిపదించగా, బండారు సంధ్యారాణి రజితను వైస్ చైర్మన్ గా ప్రతిపాదించగా అందరూ ఆమోదించారు. ఈ ఎన్నికకు మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఎక్స్ ఆఫీషియోగా హాజరయ్యారు. 13 మంది సభ్యులు ఉన్నట్లయితే కోరం ఉన్నట్లు, 16 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు హాజరవగా, ఇద్దరు సీపీఐ కౌన్సిలర్లు మద్దతు తెలిపారు. దీంతో 18 మంది సభ్యులు హాజరయ్యారు. ప్రిసైడింగ్ అధికారి ఏకగ్రీవంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ఇన్‌చార్జి కమిషనర్ సతీష్ పాల్గొన్నారు.

కొత్త మండల అభివృద్ధికి సహకరించాలి

- తహసీల్దార్ విశ్వంబర్‌ను కోరిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-జైపూర్

జైపూర్ నుంచి విడిపోయి నూతన మండలంగా ఏర్పడిన భీమారం మండలం అభివృద్ధికి ప్రభుత్వ యంత్రాంగం సహకరించాలని స్థానిక కాంగ్రెస్ నాయకులు కోరారు. శుక్రవారం భీమారం తహసీల్దార్ విశ్వంబర్, ఎంపీడీఓ శ్రీనివాస్ రావును మర్యాదపూర్వకంగా కలిసి స్థానిక సమస్యలను వివరించారు. 2016 కొత్త మండలంగా ఏర్పాటైన భీమారం మండలం ఇప్పటి వరకు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. రవాణ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణం, క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని కోరుతూ వినతీ పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన తహసీల్దార్ విశ్వంబర్ మండల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొక్కుల నరేష్, శ్యాంసుందర్‌రెడ్డి, అలకాటి తిరుపతి, తైనేని రవి, సందనవేణి అజయ్, ఆవిడపు రవితేజ, బూనేని సుధాకర్, పందుల మధూకర్, ఆవుల సురేష్ పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-వేమనపల్లి

ఏఐటీయూసీ తలపెట్టిన ఫిబ్రవరి 16 న దేశవ్యాప్త సమెలో భాగంగా ఎన్‌హెచ్ఎం మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి దేవనబోయిన బాపు యాదవ్ వేమనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సీఎచ్ఓకే రాజారెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా దేవనబోయిన బాపు యాదవ్ మాట్లాడుతూ 16 ఫిబ్రవరి 2024 దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటున్నారని, ఎన్‌హెచ్ఎం కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్‌హెచ్ఎం స్కీమ్ ఉద్యోగులను ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని, అప్పటి వరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనీ, హెల్త్ కార్డ్స్ ఇవ్వాలనీ, ఎన్‌హెచ్ఎం ఉద్యోగులకు రెండు నెలల వేతనాలు అనగా డిసెంబర్, జనవరి వేతనాలు వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ శివ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి

● పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు తిరుమల్‌రెడ్డి

నవతెలంగాణ-జన్నారం

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ నిరంతరం కృషి చేస్తోందనిఆ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు తిరుమలరెడ్డి ఇన్నారెడ్డి, శంకర్ అన్నారు. పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని సంఘం భవనంలో జెండా ఎగరవేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఉద్యోగుల సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటం చేస్తూ ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించి, విజయాలను సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ అధ్యక్షులు పెట్టం తిరుపతి, జన్నారం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కట్ట రాజమౌళి, నగురు సత్యనారాయణ, ఎంఈఓ విజయకుమార్, జడ్పీఎస్ఎస్ కవ్వాల్ హెచ్ఎం శ్రీనివాస్, రాష్ట్ర బాధ్యులు జనార్ధన్, రాజారావు, దేవాజి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ప్రణాళిక ప్రకారం పనుల నిర్వాహణ కొనసాగాలి

● జిల్లా సంక్షేమాధికారి చిన్నయ్య

నవతెలంగాణ-జైపూర్



భీమారం మండల కేంద్రంలో కొనసాగుతున్న పారిశుధ్య పనులను జిల్లా సంక్షేమాధికారి చిన్నయ్య పరిశీలించారు. శుక్రవారం మండల కేంద్రానికి వచ్చిన ఆయన గ్రామ పంచాయతీ పరిధిలో ఆయన పర్యటించారు. పారిశుధ్య పనుల నిర్వాహణ, రహదారులు, స్మశాన వాటిక, డంపుయార్డు ఏరియాల్లో కొనసాగుతున్న పనులును పరిశీలించారు. ప్రత్యేక పారిశుధ్యపు పనులు నిర్దేషించిన ప్రణాళిక ప్రకారం కొనసాగాలని స్థానిక ఎంపీడీఓ శ్రీనివాస్ రావును ఆదేశించారు. మండల పరిధిలో ప్రత్యేక పారిశుధ్య పనుల నిర్వాహణ తీరును అడిగి తెల్సుకున్నారు.

ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి

● ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు ఆశాలత



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే నెరవేర్చాలని అఖిల భారత మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర అధ్యక్షురాలు ఆశాలత డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రణదివేనగర్‌లో నిర్వహించిన ఐద్వా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎస్సీ వసతి గృహంలో ఇద్దరు బాలికలపై జరిగినటువంటి సంఘటన సమగ్ర విచారణ జరిపి దోషులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనను ఐద్వా తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అలాగే ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలలో మిగతా నాలుగు పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ, మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత గ్యాస్ వెంటనే అమలు చేయాలన్నారు. పురుషులతో పాటు సమానంగా మహిళలు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను ప్రోత్సహించి, ఉన్న స్థాయికి చేరుకునేలా తోడ్పలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు లంక జమున, ఆర్.మంజుల, లలిత, హిందూభాయి, పంచపూల ఉన్నారు.

16న కార్మిక సమ్మెను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నార్నూర్

ఫిబ్రవరి 16న దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిర్వహించే సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఝాడే నాందేవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కార్మికులతో కలిసి దేశవ్యాప్త సమ్మె కరపత్రాలు విడుదల చేశారు. దేశావ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కరపత్రాలు విడుదల చేసిన వారిలో పంచాయతీ కార్మికులు సురేందర్, రాజన్న, మధ్యాహ్న భోజన కార్మికులు ఝాడే తాయి, జైతుబాయి, కౌసల్య, కిషన్, గోపాల్, శంకర్, ప్రకాష్, శివాజీ, సునీల్ ఉన్నారు.

రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని ఫ్లెక్సీ దహనం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ ప్రధాన మంత్రిని ఓబీసీ కాదని వ్యాఖ్యలు చేయడం సరికాదని, వెంటనే ఆయన క్షమాపణ చెప్పాలని ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు గోర్ల రాజు యాదవ్ అన్నారు. శుక్రవారం రాహుల్ గాంధీ వ్యాఖ్యలను ఖండిస్తూ తెలంగాణ చౌక్‌లో ఆయన ఫ్లెక్సీని దహనం చేశారు. ఈ సందర్భంగా ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు గోర్ల రాజు యాదవ్ మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఓబీసీల గురించి చర్చిస్తున్న సమయంలో రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. మోదీ అసలు ఓబీసీయే కాదని చెప్పారని తెలిపారు. ఈ వ్యాఖ్యలు బీసీలను అవమానపరిచేలా ఉన్నాయన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓడిపోతామని తెలిసిన కాంగ్రెస్ ఇలా ప్రధాన మంత్రి మోదీపై వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. వెంటనే ఆయన క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో ఎక్కడికక్కడ రాహుల్ గాంధీని ఓబీసీ మోర్చ, బీజేపీ శ్రేణులు అడ్డుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చ నాయకులు భూమేష్, సతీష్, మెస్రం నగేష్, మహేందర్, వేణుగోపాల్, రవి, దినేస్ మటోలియ, రమేష్, జోగు రవి పాల్గొన్నారు.

ఐసీడీఎస్ కార్యాలయంలో విచారణ



నవతెలంగాణ-ముధోల్

ముధోల్‌లోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో 2016-17 సంవత్సరంలో జరిగిన అక్రమాలపై ఆర్జేడీ ఎన్.మోతి శుక్రవారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గతంలో ముధోల్‌లో పని చేసిన సీడీపీఓ సుగుణపై 2వందల బియ్యం సంచుల అవకతవకల ఆరోపణలపై విచారణకు వచ్చినట్టు వివరించారు. ఇది వరకు పలు మార్లు విచారణ జరిగినట్టు తెలిపారు. ఈ విచారణలో పూర్తిస్థాయి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందని, ఈ నివేదికను సంబంధిత కమిషినర్‌కు పంపనున్నట్టు పేర్కొన్నారు. ఈ విచారణలో జగిత్యాల డీడబ్ల్యూఓ విజయ భాస్కర్, ముధోల్ సీడీపీఓ ఉన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఒకరి మృతి

నవతెలంగాణ-బోథ్

షార్ట్ సర్క్యూట్‌తో ఒకరి మృతి చెందిన సంఘటన మండలంలోని సాయినగర్‌లో శుక్రవారం చోటు చేసుకుంది. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని సాయినగర్‌లోని ఓ పరుపుల దుకాణంలో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగడంతో షేక్ ఉమర్(52) మృతి చెందాడు. మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాకు చెందిన షేక్ ఊమర్ గత సంవత్సరం నుంచి సయ్యద్ హుస్సేన్ పరుపుల దుకాణంలో కూలి పని చేస్తున్నాడు. శుక్రవారం మధ్యాహ్నం పరుపులు తయారు చేస్తుండగా షార్ట్ సర్క్యూట్ కావడంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సీఐ భీమేష్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.

గ్యాస్ కనెక్షన్ దరఖాస్తులపై సమగ్ర విచారణ చేపట్టాలి

నవతెలంగాణ-నస్పూర్



ప్రభుత్వం చేపట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా అర్హులైన వారికి రూ.500 అందించే గ్యాస్ కనెక్షన్లకు ప్రజాపాలన కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాలని మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలంలోని సబ్బెపల్లి, పడ్తనపల్లి గ్రామాలలో తహసీల్దార్ సతీష్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి అబ్దుల్ హై, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో కలిసి దరఖాస్తు చేసుకున్న వారి ఇంటింటికి తిరుగుతూ మహాలక్ష్మి గ్యాస్ కనెక్షన్ సంబంధిత వివరాలను పరిశీలించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొబైల్ యాప్‌లో నమోదు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలలో భాగంగా అర్హులకు సంక్షేమ ఫలాలు అందించే దిశగా ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించి ప్రజలను దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, ఇందులో భాగంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా అర్హత గల వారికి రూ.500 గ్యాస్ కనెక్షన్ అందించేందుకు స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ఇంటింటికి తిరుగుతూ దరఖాస్తుల సంబంధిత కుటుంబాలను సమగ్ర విచారణ జరిపి పూర్తి వివరాలను ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొబైల్ యాప్‌లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామపంచాయతీల పరిధిలో ఎన్నికలు నిర్వహించే వరకు గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నియమించిన ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో పాలన కొనసాగుతుందని, ఈ మేరకు ప్రజలు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి పథకం సర్వే రేపటితో పూర్తి కావాలి

● మంచిర్యాల అదనపు కలెక్టర్ రాహూల్



నవతెలంగాణ-జైపూర్

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న మహాలక్ష్మి పథకం సర్వే ఆదివారంతో పూర్తి చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని మంచిర్యాల అదనపు కలెక్టర్ రాహూల్ ఆదేశించారు. మండల పరిధిలో కొనసాగుతున్న ప్రత్యేక పారిశుధ్య పనుల నిర్వాహణ తీరును శుక్రవారం స్థానిక ఎంపీడీఓ సత్యనారాయణతో కలిసి పరిశీలించారు. మహాలక్ష్మి పథకం లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి గ్రామ పంచాయతీల వారిగా సేకరిస్తున్న సమాచారం త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులను అప్రమత్తం చేయాలని ఎంపీడీఓ సత్యనారాయణను సూచించారు. ఈ సందర్భంగా ఎల్కంటి, గంగిపల్లి, పెగడపల్లి గ్రామ పంచాయతీలను సంధర్శించిన ఆయన మహాలక్ష్మి పథకం, గృహలక్ష్మి పథకం సర్వే తీరు, ఫ్రయి డే, డ్రై డే కొనసాగింపును పరిశీలించారు. ఈ నెల 15 వరకు నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుధ్య పనులు ప్రత్యేకాధికారులుగా నియమితులైన వారి పర్యవేక్షణలో కొనసాగాలని సూచించారు. రామారావుపేట్ గ్రామ పంచాయతీ పరిధిలో కొనసాగుతున్న ప్రత్యేక పారిశుధ్యపు పనులను గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి, స్థానిక తహసీల్దార్ రమేష్ పర్యవేక్షించారు. అదేవిధంగా టేకుమట్ల గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన స్మశాన వాటిక, డంపుయార్డ్ పరిసరాల పారిశుధ్య పనులను ప్రత్యేక అధికారి సత్యనారాయణ పర్యవేక్షించారు.

నిస్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వహించాలి

● అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

నవతెలంగాణ-నస్పూర్



రాబోయే లోక్సభ ఎన్నికలు-2024 లో విధులు కేటాయించబడిన వీడియో గ్రాఫర్లు, ఫొటో గ్రాఫర్లు పారదర్శకంగా,నిస్పక్షపాతంగా విధులు నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ అన్నారు. శుక్రవారం భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలో వీడియో గ్రాఫర్లు, ఫొటో గ్రాఫర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో భాగంగా విధులు నిర్వహించే వీడియో గ్రాఫర్లు, ఫొటో గ్రాఫర్లు విధుల పట్ల జవాబుదారితనంతో వ్యవహరించాలని, పారదర్శకంగా, నిస్పక్షపాతంగా విధులు నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా వీడియో సర్వేయలెన్స్, స్టాటిక్ సర్వేయలెన్స్, ఫ్లయింగ్ స్కాడ్ టీమ్, అకౌంటింగ్ ఇతర బృందాలను నియమించడం జరుగుతుందని, జిల్లాలోని చెన్నూర్, బెల్లంపల్లి, మంచిర్యాల నియోజవర్గాలలో ఎన్నికల నిర్వహణకు వీడియో గ్రాఫర్లు, ఫొటో గ్రాఫర్లను నియమించడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి పక్షపాతం లేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని, ఏ రాజకీయ పార్టీ కాని, అభ్యర్థులు కాని ప్రత్యేకం కాదని, భారత ఎన్నికల సంఘం పరిధిలో నిబంధనలకు లోబడి విధులు నిర్వహించాలని తెలిపారు. ప్రతి అంశాన్ని చిత్రీకరించాలని, ప్రముఖులు వచ్చినప్పటి నుండి తిరిగి వెళ్ళే వరకు పూర్తిగా రికార్డు చేయడం జరుగుతుందని, చెక్‌పోస్టుల వద్ద, ఫ్లయింగ్ స్కాడ్ తనిఖీలు చేసే సమయంలో ప్రతి అంశాన్ని చిత్రీకరించాలని, రికార్డ్ చేసిన వీడియోలను ఎడిట్ చేయకూడదని, రికార్డు చేసిన వీడియోను యధాతథంగా భద్రపరచాలని, ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా విధులు నిర్వహించాలని తెలిపారు.

ఫైనల్‌కు చేరిన ఎస్టీపీపీ సోలార్ జట్లు

● ఆదివారంతో ముగుస్తున్న ఎస్టీపీపీ క్రికెట్ లీగ్-2024



నవతెలంగాణ-జైపూర్

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గత 10 సంవత్సరాలుగా జైపూర్ ఎస్టీపీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ లీగ్ క్వాలిఫయర్-1లో పవర్‌మేక్ గేమ్ చేంజర్స్ జట్టుపై విజయం సాధించిన సోలార్ జట్టు నేరుగా ఫైనల్ మ్యాచ్‌కు చేరుకుంది. ఎస్టీపీపీ క్రికెట్ లీగ్ సీజన్-10 పోటీల్లో 12 జట్లు పాల్గొనగా శుక్రవారం నిర్వహించిన క్వాలిఫయర్-1లో పవర్‌మేక్ గేమ్ చేంజర్స్ జట్టుతో సోలార్ జట్టు తలపడి. ఆ జట్టు క్రీడాకారుడు సునిల్ 38 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సర్లతో 50 పరుగులు చేసి మ్యానాఫ్ దీ మ్యాచ్‌గా నిలిచారు. ఈ సందర్భంగా క్రీడాకారుడు సునిల్‌కు చీఫ్ కోఆర్డినేటర్ పంతులా నాయక్ షీల్డ్ అందజేశారు. అదేవిధంగా మధ్యాహ్నం జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో ప్రైవేట్ సెక్యూరిటీ ఎస్టీపీపీ జట్టుపై తలపడిన పీఈఎస్ హిట్టర్స్ జట్టు విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో 3 ఓవర్లలో 9 పరుగులతో 2 వికెట్లు తీసుకుని క్రీడా ప్రతిభను ప్రదర్శించిన క్రీడాకారుడు కౌషిక్ మ్యానాఫ్ దీ మ్యాచ్‌గా నిలిచారు. శనివారం క్వాలిఫయర్-2లో భాగంగా పీఈఎస్ పవర్ హిట్టర్స్ జట్టుతో పవర్‌మేక్ గేమ్ చేంజర్ జట్లు తలపడనున్నట్లు చీఫ్ కోఆర్డినేటర్ పంతులా నాయక్ తెలిపారు. క్వాలిఫయర్-2లో గెలుపొందిన జట్టుతో ఫైనల్‌కు చేరిన సోలార్ జట్టు మధ్య తుదిపోరు ఉంటుందని పేర్కొన్నారు. ఎస్టీపీపీ క్రికెట్ లీగ్ 2024 పోటీల నిర్వాహణలో సింగరేణి అధికారులు డీజీఎం శివప్రసాద్, బ్రహ్మమ్, శ్రీనివాస్, సుబ్బారావు, ఏకే సింగ్, అఖిల్ కపూర్, పీఈఎస్ ఇన్‌చార్జీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

విజ్ఞానానికి నిలయం గ్రంథాలయం

నవతెలంగాణ-తలమడుగు



విజ్ఞానానికి నిలయం గ్రంథాలయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్ అన్నారు. శుక్రవారం మండలంలోని రుయ్యాడి గ్రామంలోని గ్రామపంచాయతీ భవన సముదాయంలో నూతనంగా ఏర్పాటు చేసిన వివేకానంద గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానానికి భవిష్యత్తుకు నిలయమని అన్నారు. గ్రామస్తుల సహకారంతో యువత గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని రానున్న పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. ఇండ్లలో సౌకర్యాలు ఉన్నవారు, లేనివారు గ్రామంలో గల గ్రంథాలయంలో చదివి ఉద్యోగాలు సంపాదించాలనీ యువతను కోరారు. గ్రంథాలయ ఏర్పాటుకు సహకరించిన దాతలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు ఐక్యమత్యంతో ఉండి గ్రామాభివృద్ధికి పాటుపడాలన్నారు. మహాలక్ష్మి, గృహలక్ష్మి పథకం లబ్ధిదారులతో మాట్లాడి యాప్ పనితీరును సంబంధిత శాఖ అధికారులను అడిగి తెలుసుకుని, తప్పులు దొర్లకుండా నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను కోరారు. అనంతరం గ్రామంలోని మురుగు కాలువలు, బావులు, ప్రకృతి వనాలను నర్సరీని పరిశీలించారు. జెడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో గ్రంథాలయం ప్రారంభించుకోవడం సంతోషకరమని, యువత ఉన్నతంగా ఎదిగేందుకు తనవంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్పెషల్ సానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా గ్రామంలో పర్యటించి, ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను గ్రామంలోని నర్సరీ, సేగ్రిగేషన్ షెడ్, పల్లె ప్రకృతి వనాలను పరిశీలించారు. ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, పర్యవేక్షణ చేపట్టాలన్నారు. గ్రామంలో నిరంతరం పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. తడిపొడి చెత్తను వేరువేరుగా సేకరించి సేగ్రిగేషన్ షెడ్‌కు తరలించాలన్నారు. ప్రజలందరూ తమ పరిసరాలను శుభ్రపర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఈఈ మహావీర్, తహసీల్దార్ రాజ్ మోహన్, ఎంపీడీఓ రమాకాంత్, డిప్యూటీతహసీల్దార్ ప్రభాకర్, ఎంపీఓ వినోద్, మాజీ జెడ్పీటీసీ బాబన్న, కళ్యాణం రాజేశ్వర్, మాజీ సర్పంచ్ పోతారెడ్డి, గ్రామస్తులు గంగాధర్, వెంకన్న, మహేందర్, ప్రవీణ్, గంగన్న, చైతన్య, ప్రవీణ్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

'సార్ మా వార్డులో నీళ్లు రావడం లేదు'



నవతెలంగాణ-తలమడుగు

సార్ మా వార్డులో నీళ్ల రావడం లేదని మండలంలోని రుయ్యాడి గ్రామానికి చెందిన మహిళలు శుక్రవారం జిల్లా కలెక్టర్‌కు విన్నవించారు. పారిశుధ్య పనులను పర్యావేక్షించేందుకు వచ్చిన కలెక్టర్‌కు తమ సమస్యలను విన్నవించారు. వేసవికి ముందే ఇలాంటి పరిస్థితి ఉందంటే వేసవిలో మరింతా నీటి సమస్య ఏర్పడుతుందని అన్నారు. నీటి సమస్యను పరిష్కరించాలని అధికారులకు తెలియజేసిన ఎవరూ పట్టించుకోవడం లేదని అన్నారు. వెంటనే నీటి సమస్యను పరిష్కరించాలంటూ సంబంధితశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఉద్యోగానికి కావాల్సిన నైపుణ్యాలను తెలుసుకోవాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఉద్యోగానికి కావాల్సిన నైపుణ్యాలను విద్యార్థులు, యువత తెలుసుకోవాలని లయన్స్ క్లబ్ జిల్లా అడిషనల్ కార్యదర్శి డాక్టర్ బి. మధుసుదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్సెస్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆదిలాబాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపాధి, నైపుణ్యాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పలు విషయాలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పుస్తక పరిజ్ఞానంతో పాటు విషయ పరిజ్ఞానం కూడా పెంపొందించుకోవాలన్నారు. సమాజంలో గౌరవ ప్రదమైన ఉద్యోగం సాదించాలంటే తమలోని నైపుణ్యాలను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అచ్చి శ్రీనివాస్, కెరీర్ గైడెన్స్ కోఆర్డినేటర్ డా.ఎం.నర్సింగరావు, లయన్స్ క్లబ్ సభ్యులు రమాకాంత్, నరేందర్, దేవన్న, నూరాని, ప్రకాష్, ఆనంత్, వెంటకరమణ, పిల్లి కిషన్ అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆటో యూనియన్‌కు అండగా ఉంటా : ఎమ్మెల్యే

నవతెలంగాణ-బోథ్

ఆటో యూనియన్‌కు అండగా ఉంటానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ నుంచి అసెంబ్లీ వరకు నిర్వహించిన ఆటో యూనియన్ ర్యాలీలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏదైతే ఆటో యూనియన్‌కు ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ బడ్జెట్ నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆటో యూనియన్‌కు ఈ ప్రభుత్వం ఏదైతే రూ.10 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తానన్న హామీ నెరవేర్చి అసెంబ్లీలో ఆటో కర్మికుల కోసం బడ్జెట్ కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నిరసన వ్యక్తం చేస్తూ ఆటోలోనే అసెంబ్లీకి వెళ్లారు.

బడిని మర్చిపోవద్దు

నవతెలంగాణ-తలమడుగు

ఒకటవ తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుకున్న ప్రభుత్వ పాఠశాలను మరిచిపోలేనని అంటూ ఉపాధ్యాయుడు వినోద్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పొచ్చర గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తన అభ్యాసాన్ని పూర్తి చేశానని తన పుట్టినరోజు సందర్భంగా పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షలకు ఉపయోగపడే సామాగ్రితో పాటు 10 కుర్చీలను పాఠశాలకు విరాళంగా అందజేశారు. చదువుకున్న బడిని ఎన్నడూ మరిచిపోనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రత్యేకాధికారిగా అదనపు బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీఓ

నవతెలంగాణ-బోథ్

మండలంలోని దేవులనాయక్ తండ గ్రామపంచాయతీ ప్రత్యేకాధికారిగా బోథ్ ఎంపీడీఓ సుశీల్‌రెడ్డి అదనపు బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీటీసీ జాదవ్ సునీత రోహిదాస్ సన్మానించారు. అలేగా గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రత్యేకాధికారి మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పారిశుధ్యం, మంచినీటి, వీధిదీపాలు ఏర్పాటుకు అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాకేష్, నాయకులు బలరాం పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌ను సన్మానించిన ఉపాధ్యాయులు

నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని కుచులాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ ప్రభ పండిత్‌లను పాఠశాల ఉపాధ్యాయులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఐదు సంవత్సరాల సర్పంచ్ పదవి పూర్తి కావడంతో గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా శాలువాలతో సత్కరించి మెమోంటోను అందజేశారు. సర్పంచ్ ప్రభ పండిత్ గ్రామానికి పాఠశాలకు అనేక సేవలందించారని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లింగన్న, ఉపాధ్యాయులు జగన్, శ్రీనివాస్, గంభీర్, గ్రామస్తులు దేవన్న, మల్లయ్య గంగారెడ్డి, జనార్దన్, స్వామి, రణవీర్, విద్యార్థులు పాల్గొన్నారు.

యువతిని హత్య చేసిన నిందితుడి అరెస్టు

● మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పర్చిన పోలీసులు

నవతెలంగాణ-ఖానాపూర్



ఖానాపూర్ పట్టణంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన అలేఖ్యను నడిరోడ్డుపై దారుణంగా హత్య చేసిన నిందితుడు శ్రీకాంత్‌ను శుక్రవారం పోలీసులు ఎట్టకేలకు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఖానాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ మోహన్ వివరాలను వెల్లడించారు. ఖానాపూర్ పట్టణంలోని కుమురంభీం చౌరస్తాలో నిందితుడు ఉన్నట్టు తెలుసుకొని పట్టుకుని అరెస్టు చేశాం. పట్టుకున్న నిందితుడు వద్ద నుంచి కొబ్బరి బోండాలను కట్ చేసే పదునైన కత్తిని, మోటార్ సైకిల్ వాహనాన్ని స్వాధీనం చేసుకొని, మెజిస్ట్రేట్ ముందు హాజరు పర్చినట్టు తెలిపారు. ఈ సమావేశంలో ఖానాపూర్ ఎస్సై లింబాద్రి, పెంబి ఎస్సై రజినీకాంత్, పోలీసులు ఊశన్న ఉన్నారు.